ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నిర్మల్
20
శనివారం 19 ఆగస్టు 2017



హరిహర క్షేత్రంలో కుంకుమార్చన





9

బాసరలో లక్ష్మీవ్రతాలు

‘ఫార్మా’ రాకెట్‌పై కూపీ

ఆంధ్రజ్యోతి ప్రత్యేకం





- కామారెడ్డి నుంచి దొడ్డి దారిన దిగుమతి
- విస్తరిస్తున్న నకిలీ మందుల సామ్రాజ్యం
- భారీగా దగ్గు మందు పట్టివేతతో గుట్టు రట్టు
- ఉమ్మడి జిల్లా కోటా మందులు బంగ్లాదేశ్‌కు తరలింపు
- సీబీఐ విచారణకు రంగం సిద్ధం
- ఇక తీగలాగితే డొంక కదలబోతోంది

8

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను కేంద్రంగా చేసుకొని గత కొద్ది రోజుల క్రితం వరకు సాగిన ఫార్మా రాకెట్‌పై కేంద్ర ప్రభుత్వం సీనియర్‌గానే స్పందిస్తోంది. రోగులు, సాధారణంగానే వినియోగించే ఓ బ్రాండ్ దగ్గు మందు బాగోతాన్ని ఇప్పటికే పోలీసులు, సంబంధిత శాఖ విజిలెన్స్ విభాగం వెలుగులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి దాదాపు లక్షకు పైగా మందు సీసాలను అక్రమంగా బంగ్లాదేశ్‌కు తరలించినట్లు సమాచారం. ముఖ్యంగా నిర్మల్ జిల్లాకు సంబంధించిన కోటా మందులనే ఎక్కువగా తరలించినట్లు సమాచారం. దీని కోసం సర్కార్ ఈ కేసు వ్యవహారం మొత్తం సీబీఐ (కేంద్ర నేర పరిశోధక విభాగం)కు అప్పజెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు మొన్నటి వరకు జరిపిన విచారణ నివేదికలను కేంద్రం సీబీఐకి అప్పజెప్పనున్నట్లు తెలుస్తోంది.

ఆంధ్రజ్యోతి, నిర్మల్



సర్వం ఉత్తిదే!

8

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో.. శుక్రవారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా జడ్పీ సర్వసభ్య సమావేశం సర్వం ఉత్తదే అన్నట్లుగా ముగిసింది. ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందుతున్నాయా? లేదా? అనే అంశాలపై మూడు నెలలకు ఒక‘సారీ’ నిర్వహించే ఈ సమావేశం ఆసాంతం సాదాసీదాగా సాగింది. అసలే గంట ఆలస్యం.. వారూవీరూ అనే తేడా లేకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చామా అన్నట్టుగా మమ అనిపించారు.



జిల్లా బంద్ సక్సెస్

- ‘భీమన్నగుట్ట’ పై ప్రభుత్వ నిర్ణయం మారాలని బీజేపీ నాయకుల ఆందోళనలు
- నిర్మల్‌లో పలువురి నాయకుల అరెస్టు
- నిర్మల్, భైంసాల్లో స్వచ్ఛందంగా మూసి ఉంచిన దుకాణాలు

9




నిర్మానుష్యంగా మారిన నిర్మల్ పాత బస్టాండ్

రోడ్డు ప్రమాదాల నివారణకు

పకడ్బందీ చర్యలు

● ఆర్‌టీవో వివేకానందరెడ్డి





మందమర్రి: జిల్లాలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోకుండా తమ సిబ్బంది పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారని మోటార్ వాహనాల తనిఖీ జిల్లా అధికారి వివేకానందరెడ్డి అన్నారు. ట్రాఫిక్ నియమ, నిబంధనలను, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్ర : మద్యం తాగి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్నవారిపై ఎలాంటి కేసులు నమోదు చేస్తున్నారు?

అధికారి :మద్యం తాగి వాహనాలు నడిపితే నిబంధనల ప్రకారంగా వారిపై తగు చర్యలు తీసుకుంటున్నాం. ఆల్కాహాల్ కంటెంట్ 30శాతం దాటితే నాలుగు నెలలు జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తున్నాం. ఈ శిక్ష జడ్జిల తీర్పు ఆధారంగా మూడు నెలలు లేదా సంవత్సరం వరకు ఉండే అవకాశాలు ఉన్నాయి. అంతేగాకుండా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని వారిపై కూడా కేసులు నమోదు చేస్తున్నాం.

ప్ర : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?


అధికారి : రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించి ద్విచక్రవాహనదారులతో పాటు ఇతర వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నాం. ప్రధాన కూడళ్ల నుంచి మొదలుకొని పెట్రోల్‌బంక్‌ల వద్ద వాహనదారులకు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నాం. ముఖ్యంగా ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే జరిగే ప్రమా దం ఎలా ఉంటుందో తెలియజేస్తున్నాం. వంద రోడ్డు ప్రమాదాలు జరిగితే అందులో 80శాతం తలకు గాయమై మృతి చెందినవారే ఉంటన్నారు. కారు, సుమోలు, ఇతర పెద్ద వాహనాలు నడిపే వారు సేఫ్ బెల్ట్ పెట్టుకోవడం ద్వారా ప్రమాదం నుంచి రక్షించబడతారు. పాఠశాలల్లో కూడ 8 నుంచి 9వ తరగతుల వారికి రోడ్డు సేఫ్టీ క్లబ్‌ను ఏర్పాటు చేశాం. సినిమాహాళ్లలో స్లైడ్స్ వేయిస్తున్నాం.

ప్ర: ఫిట్‌నెస్ లేని వాహనాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? లైసెన్స్ కోసం వచ్చే వాహనదారుడికి ఎన్ని రోజుల్లో లైసెన్స్ ఇస్తున్నారు?

అధికారి : జిల్లాలో ఫిట్‌నెస్ లేని వాహనాలపై వాహనం చట్టం ప్రకారంగానే చర్యలు తీసుకుంటున్నాం. పాఠశాలల, కళాశాలల బస్సులను ప్రత్యేక పరిశీలనతో పాటు ఫిట్‌నెస్‌లేకపోతే వాటిని పక్కన పెడుతున్నాం. లైసెన్స్ కోసం వచ్చే వాహనదారులకు ఆరు నెలల లోపు అందజేస్తున్నాం. రోజుకు తమ కార్యాలయానికి 30 మందికి పైగా వాహనదారులు వస్తుండగా 20 మంది అర్హత సాధిస్తున్నారు. ఆన్‌లైన్‌లో వీరికి 20 ప్రశ్నలతో పరీక్ష నిర్వహిస్తాం. 12 ప్రశ్నలకు జవాబు చెబితేనే లైసెన్స్ అర్హత ఉంటుంది. ఆరు నెలల అనంతరమే వినియోగదారులకు పర్మనెంట్ లైసెన్స్ అందజేస్తున్నాం.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక సంస్కరణల ప్రభావంతో ప్రజల్లో పెట్టుబడులవైపు ఆకర్షితుల్ని చేస్తు లాభాలకోసం కొత్తమార్గాలు అన్వేషింపజేస్తున్నాయి మ్యూచువల్ ఫండ్స్. వ్యాపార దిగ్గజాలే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు సైతం వీటిపై దృష్టి సారిస్తున్నారు. గత నెలలో బ్యాం కుల వడ్డీ రేట్లను రిజర్వు బ్యాంకు తగ్గించడంతో పాటు పది నెలల క్రితం పెద్ద నోట్లు రద్దు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్నా నేపథ్యంలో పొదుపు చేద్దామనే ఆలోచన ఉన్న ఉద్యోగులు ఇతర వర్గాల వారు దీర్ఘకాలంలో లాభంచేకురేలా వివిధ పథకాలను ఎంచుకుంటున్నారు. షేర్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ పై వారికున్న ఆసక్తి దృష్ట్యా పలు షేర్ మార్కెట్ నిర్వాహకులు వారిని పెట్టుబడులవైపు మళ్లించేందుకు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. మ్యూచువల్ ఫండ్స్, షేర్ మార్కెట్లల్లో పెట్టుబడులు పెట్టేందుకు జిల్లాలకు చేందిన ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

- నిర్మల్ కల్చరల్




మ్యూచువల్ ఫండ్ కార్యాలయం

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడుల వైపు

ఉద్యోగుల చూపు

● బ్యాంకుల వడ్డీ తగ్గింపు ప్రభావం

● షేర్ మార్కెట్‌లో దీర్ఘకాలిక లాభం



మార్కెట్‌లో వివిధ కంపెనీలు ప్రకటించే షేర్లు కొనుగోలు చేయడానికి దీర్ఘకాలిక పెట్టుబడులు లాభాలు చేకుర్చుతాయని బిజినెస్ విశ్లేషకులు చెబుతున్నారు. దేశ ఆర్థిక రంగంలో చోటుచేసుకునే మార్పులననుసరించి స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు లాభాల బాట పట్టిస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. నూతన ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు స్టాక్ మార్కెట్ పై ప్రభావం చూపుతున్నందున మంచికంపెనీలు ఎంపిక చేసుకుని దీర్ఘకాలిక పెట్టుబడులు శ్రేయస్కరమని చెబుతున్నారు. తక్కువకాలం షేర్లు కొనుగోలు, అమ్మకాలు జరిపినట్టైతే మదుపరులు నష్టపో యో అవకాషాలున్నాయి. కనీసం 5 నుంచి 10 సంవత్సరాల వరకు పెట్టుబడులు పెట్టినట్లైతే పది నుంచి 14 శాతం వరకు లాభాలు చేకురుతాయని పేర్కొంటున్నారు రాబోయే రోజుల్లో యేటా 14 నుంచి 16 శాతం లాభాలు లభించనున్నట్టు విశ్లేషకుల మనోగతం. మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ భాగస్వామ్య పెట్టుబడులు, రైల్వే కంపెనీలు, రక్షణరంగం పరిశ్రమల షేర్లు కొనుగొళ్ళు చేయడం ఉత్తమమైనవిగా వారు విశ్లేషిస్తున్నారు. అంతేగాకుండా బ్యాంకుల్లో జమచేసే పెట్టుబడులపై వచ్చే వడ్డీకి ఆదాయపు పన్ను వర్తిస్తున్నందున షేర్లు కొనుగోళ్ళు చేసేందుకు స్థానికులు ఆసక్తి చూపుతున్నారు.

● మ్యూచువల్ ఫండ్స్‌తో లాభాల బాట...

వివిధ పేరెన్నిక గన్న కంపెనీల్లో మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెడితే లాబాలు పొందే అవకాశాలు ఉంటాయి. ప్రభుత్వం విడుదల చేసే డెబిట్ బాండ్స్ కొనుగోలు చేస్తే ప్రయోజనాలు ఎక్కువ ఉంటాయని నిపుణులు తెలియ పరుస్తున్నారు. పది నుంచి 15 ఏళ్ల పథకాల్లో సుమారు 25 శాతం వృద్ధి ఉంటుందని విశ్లేషిస్తున్నారు. సిస్టమెటిక్ ఇన్‌వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా నెలవారీగా చెల్లించి మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టవచ్చు. పైగా ఈక్విటీలిస్టెడ్ సేవింగ్స్ స్కీంలో పెట్టుబడులలో మ్యూచువల్ ఫండ్స్ కొనుగోలు చేస్తే సెక్షన్ 80సీ ప్రకారం ఆదా యం పన్ను రాయితీ లభించనుంది. మ్యూచ్‌వల్ ఫండ్స్‌లో పెట్టుబడులకు గ్యారెంటీ ఉంటుంది. షేర్లు కొనుగోలు చేసినట్లయితే మార్కెట్ ఆధారంగా లాభనష్టాలు ఉంటాయి.

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు సురక్షితం..



ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు పొదుపు చేసేందుకుగాను మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెడితే ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్స్ వైపే మదుపరులు మొగ్గచుపుతున్నారు. ఉద్యోగులతో పాటు ప్రొఫెషనల్స్ కూడా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నారు. పైగా ఆదాయం పన్ను 80సీ ప్రకారం సెవింగ్స్ లో రాయితీ పొందపరుచవచ్చు షేర్ మార్కెట్‌లో లాభాలు ప్రభుత్వ విధానాలు, మార్కెట్ హెచ్చుతగ్గులపై ఆధారపడి ఉంటాయి.

- కె. నాగేంద్ర ప్రసాద్ ఎంబీఏ, జెన్ మనీ నిర్వాహకుడు

ఆధ్యాత్మికం

దుర్గామాతకు దీపారాదనతో సకల శుభాలు...



మందమర్రి : దుర్గామాత అమ్మవారికి పూజలు చేస్తే శత్రునాశనంతో పాటు సకల దోషాలు తొలగిపోతాయి. కాల సర్పదోష నివారణ, సౌభాగ్య ప్రాప్తి లభిస్తుంది. విశేషంగా కుజదోశం, కాలసర్ప దోషం ఉన్నవారు రాహు కాలంలో శుక్ర, మంగళ వారాల్లో అమ్మవారిని నిమ్మకాయ ప్రమిదలు తయారు చేసి ఆవు నెయ్యితో దీపారాధన చేస్తే అంతా మేలు జరుగుతుంది. అంతే కాకుండ అమ్మవారికి ప్రీతికరమైన నారింజ పలంతో పూజలు చేస్తే అష్ట అయురారోగ్యాలు, సకల సంపదలు కలుగుతాయి. నిష్టతో పూజలు చేసే వారికి అమ్మవారి ఆశీస్సులతో పాటు ఇంటిలో సుఖ సంతోషాలు శోభిల్లుతాయి. ప్రధానంగా విజయదశమికి ముందు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తప్పకుండా నిష్టతో ఈ పూజలు చేస్తే వారికి జ్ఞానం, నిగ్రహ శక్తి, సంపద, ఐశ్వర్యాలతో పాటు కోరికలు సైతం నెరవేరుతాయి.

Employee Voice

ఉద్యోగ వాయిస్

సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

- మామిల్ల శివరామకృష్ణ, టీటీయూ భీమిని మండల అధ్యక్షుడు



మందమర్రి : ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని(సీపీఎస్)పాలక వర్గాలు రద్దు చేయకపోతే ఉద్యోగ ఉపాధ్యాయులు ఉద్యమ బాట పట్టాల్సి వస్తుంది. ఈ పెన్షన్ విధానం వల్ల ఎన్నో విధాలుగా నష్టపోతున్నామని, ఉద్యోగ ఉపాధ్యాయులు పాలకవర్గాలకు, అధికారులకు విన్నవిస్తూనే ఉన్నారు. ఈ పెన్షన్‌కు సంబంధించి డబ్బులను షేర్ మార్కెట్‌లో పెట్టడం, షేర్ మార్కెట్ పడిపోతే డబ్బులు లేక ఇవ్వకపోవడం లాంటి పద్ధతి ఒక విధంగా జూదం లాంటిదనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించకపోవడం దారుణం. దీంతో ఉద్యోగ విరమణ పొందిన తరువాత పెన్షన్ లేక వీధిన పడే పరిస్థితులు తలెత్తుతాయి. గతంలో ఉన్నటువంటి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం వల్ల ఎవరికీ ఇబ్బందులు ఉండదు. ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచించాలి.

కల్తీ నిరోధానికి పటిష్ట చర్యలు

● జిల్లాలో ప్రత్యేక పోలీసు టాస్క్ ఏర్పాటు ● శాంతి భద్రతల సమావేశంలో ఆదిలాబాద్ ఎస్పీ శ్రీనివాస్

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ జిల్లాలో ఆహార పదార్థాల కల్తీని సంపూర్ణంగా నిరోధించడానికి పటిష్ట చర్యలు, యాక్షన్ ప్లాన్ తీసుకుంటున్నట్లు ఆదిలాబాద్ ఎస్పీ ఎం. శ్రీనివాస్ తెలిపారు. నేరాలను అదుపు చేయడంలో భాగంగా నేరస్థులకు పోలీసులు భయం కలిగించేలా వ్యవహరించాలని సూచించారు. శుక్రవారం స్థానిక ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లోని పోలీసు సమావేశ మందిరంలో నెల వారి శాంతి భద్రతలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అ ధికారులతో అక్రమ దేశీదారు, గుడుంబా, పశువుల అక్రమ రవాణా, ట్రాఫిక్ సమస్యలు తదితర అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. ఎక్సైజ్ కేసుల దర్యాప్తు సమయంలో పురోగతి సాధించేందుకు సంయుక్త బాధ్యతలు తీసుకోవాలని నిర్ణయించారు. నిందితులకు న్యాయ స్థానంలో కఠినంగా శిక్షలు పడడానికి దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. జిల్లా ప్రజలంతా మత సామరస్యన్ని ప్రదర్శించి శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసులకు సహకరించాలని కోరారు. రానున్న గణేష్ నవరాత్రుల ఉత్సావాల్లో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు, మండపాల వద్ద పోలీసు పాయింట్ బుక్‌ను ఏర్పాటు చేసి భద్రత కల్పిస్తామని తెలిపారు. గణేష్ ఉత్సవాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే రౌడీషీట్ ఓపెన్ చేస్తామని ఆయన హెచ్చరించారు. గణేష్ మండప కమిటీ నిర్వాహకులు తప్పని సరిగా తమ పేర్లను పోలీసు స్టేషన్‌లో నమోదు చేసుకొని ముందుగా అనుమతి తీసుకోవాలన్నారు. ఈ పండుగల సందర్భంగా ఆవులు, దూడల అక్రమ అమ్మకాలు జరుగకుండా స్థానిక పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో మావోయిస్టుల కదలికలు లేవని, సరిహద్దు ప్రాంతాల నుంచి జిల్లాలో ప్రవేశంను అడ్డుకోవడానికి నిఘా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు లక్ష్మీనారాయణ, వి.చంద్రప్రభు, పట్టణ సీఐలు వి.సురేష్, గ్రామీణ సీఐలు కె.పురుషోత్తం, పోతారం శ్రీనివాస్, ఎస్.సతీష్‌కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు అన్వర్ ఉల్ హక్, జి.రామన్న, జైల్ అధికారి వై.మల్లారెడ్డి, ఎక్సైజ్ అధికారి సీహెచ్ శ్రీనివాస్, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ కె. కల్పన, వ్యవసాయ అధికారి ఎన్.రమేష్, ఏఎంవీఐ ఇ.సురేష్, పశు వైద్యాధికారి డా.నర్సయ్య, ట్రాఫిక్ ఎస్సై బి.వెంకటేష్, ఆర్ఐ బి.జేమ్స్, బి.పెద్దయ్య, తదితర ఎస్సైలు పాల్గొన్నారు.



శాంతి భద్రతల కమిటీ సమావేశంలో పాల్గొన్న అధికారులు

అడవి పందులతో తీవ్ర నష్టం

బజార్‌హత్నూర్: ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలోని సరిహద్దు గ్రామాల్లో కొద్ది రోజులుగా అడివి పందుల బెడద తీవ్రమైంది. వర్షా కాలంలో పత్తి, పెసర, సోయా ఇతర పంటలను రైతులు సాగు చేస్తున్నారు. మండలంలోని గ్రామాలు అటవీ, గుట్ట ప్రాంతాలకు దగ్గర ఉండడంతో గుంపులు గుంపులుగా వచ్చి పంటలను నాశనం చేస్తున్నాయి. పెసర పంటలోకి రాత్రి వేళల్లో అడవి పందులు చేరి ధ్వంసం చేస్తున్నాయి. వేల రూపాయలు అప్పుగా తెచ్చి సాగుకు పెట్టుబడి పెట్టి సాగు చేస్తుంటే అడవి పందులు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పందుల వలన పంట దిగుబడి రావడం లేదన్నారు. ఇప్పడికైనా సంబంధిత అధికారులు స్పందించి అడవి పందుల బెడద నుంచి రక్షణ కల్పించాలని బాధిత రైతులు కోరుతున్నారు.



ధ్వంసమైన పత్తి పంటను చూపిస్తున్న రైతు

బాధిత కుటుంబ సభ్యులకు నియామక పత్రాల అందజేత

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా పరిషత్‌తో పాటు విద్యా శాఖ లోను విధులు నిర్వహిస్తూ విధి నిర్వహణలో అనారోగ్యం, ఇతర కారణాలతో మృతి చెందిన ప్రభుత్వ ఉద్యోగి కుటుంబం సభ్యులకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శోభరాణి కారుణ్య నియమకాల కింద నియామక పత్రాలను అందించారు. ఇందులో అరుణకోటపల్లి, మీరాబా యి(తాండూర్), జాదవ్ అంగుబాయి (జైనూర్), ఫర్జాన భేగం (మన్నూర్), సుదర్శన్ (లక్ష్మణచాంద)లు ఉన్నారు. ఇందులో జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి, డిప్యూటీ సీఈవో, జిల్లా పరిషత్ సూపరింటెండెంట్, ఇతర ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాలు అందిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

సిరికొండ: ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని రాజంపేట గ్రామంలో శుక్రవారం సిడాం వనిత(28) అనే గిరిజన మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. వనితకు గత 6 సంవత్సరాల క్రితం మామడ మండలం కొర్టికల్ గ్రామానికి చెందిన సిడాం మనోహర్‌తో వివాహం అయింది. అయితే ఆ మహిళకు పిల్లలు కలుగకపోవడంతో తరుచుగా ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. గతేడాది ఈ గొడవల కారణంగా వనిత తల్లిదండ్రులున్న గ్రామమైన మండలంలోని రాజంపేట గ్రామానికి వచ్చింది. దీంతో తీవ్ర మనస్తాపానికి చెందిన ఆమె ఇంట్లో ఎవరూ లేని సమయంలో గురువారం పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో వెళ్లింది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సిరికొండ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈమేర కు ఎస్సై బాలుస్వామి రాముగౌడ్ సిబ్బందితో గ్రామానికి చేరుకొని అప స్మారక స్థితిలో ఉన్న వనితను ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మహిళ మెడలోంచి గొలుసు చోరీ

కుంటాల: నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని ఓలా గ్రామ సమీపంలో గ్రామానికి చెందిన నాగంలక్ష్మీ అనే మహిళ మెడలో నుంచి గుర్తు తెలియని వ్యక్తులు 2 తులాల 7 గ్రాముల బం గారు గొలుసును లాకేళ్లారు. కుంటాల ఎస్ఐ యూనిస్ అహ్మద్ అలీ తెలిపిన వివరాల ప్రకారం.. నాగంలక్ష్మీ స్వంత పనుల నిమిత్తం చాత గ్రామానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఓలా గ్రామం వరకు రోడ్డు మార్గం గుండా కాలినడకన వస్తుండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు నడుచుకుంటూ వెళ్తుండగా మెడలోంచి గొలుసును చోరీ చేసి పారిపోయినట్లు ఆయన తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

పుస్పూర్‌లో కుక్కల స్వైరవిహారం

లోకేశ్వరం: నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పుస్పూర్ గ్రామంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. పుస్పూర్ గ్రామంలో గురువారం రాత్రి గ్రామంలోని చిన్నపిల్లలతో పాటు పశువులపై కుక్కలు దాడిచేసి గాయపరిచాయి. అలాగే శుక్రవారం ఉదయం కూడా గ్రామానికి చెందిన మరో 12 మందిని దాడిచేసి తీవ్రంగా గాయపరిచాయి. గాయపడిన వారిలో బూర్ల భోజన్న, దన్గరి విమల, మేస్త్రి సాయి, దత్తు, సుమన్‌బాయి, సాయన్న, బొప్పారం నర్సవ్వలు ఉన్నారు. వీరిని స్థానికులు భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న వారిని నిజామాబాద్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. దాడిచేసి పలువురిని గాయపరిచిన కుక్కలను గ్రామస్థులు కొట్టి చంపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఖానాపూర్ రూరల్ : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని తర్లపాడ్ సమీపంలో జరిగిన రోడ్డుప్రమాదంలో గాయాపడిన కత్తెర ప్రశాంత్ (23) నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ప్రశాంత్ ద్విచక్ర వాహనంపై ఖానాపూర్‌కు వస్తుండగా తర్లపాడ్ వద్ద విద్యుత్ స్తంభానికి ఢీకొన్నాడు. దీంతో తీవ్రంగా గాయపడిన ప్రశాంత్ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

పీఆర్‌టీయూ నర్సాపూర్ మండలాధ్యక్షుడిగా ప్రవీణ్

నర్సాపూర్ (జి): నర్సాపూర్ మండల పీఆర్‌టీయూ సంఘ ఎన్నికలను శుక్రవారం మండల కేంద్రంలోని ప్రైమరీ పాఠశాల ఆవరణలో నిర్వహించారు. పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడిగా కె.ప్రవీణ్, అసోసియేట్ అధ్యక్షుడిగా పోశెట్టి, మహిళా అధ్యక్షులుగా మహేజాబినాజ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కార్యదర్శిగా గంగాధర్ ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రమణారావు, జనార్ధన్, ప్యాట రాజేందర్ రెడ్డి, పండరినాథ్, భూమేష్ తదితరులున్నారు.

గొల్ల, కుర్మలకు గొర్రెల పంపిణీ

సోన్: గొల్ల, కుర్మలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికే ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెలను అందిస్తోందని కూచన్‌పల్లి సర్పంచ్ లింగన్న అన్నారు. శుక్రవారం మండలంలోని కూచన్‌పల్లి గ్రామంలో గొల్ల కుర్మలకు గొర్రెలను పంపిణీ చేశారు. మాంసం ఉత్పత్తితో ఆర్థికండా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయన్న, ప్రవీణ్, నర్సయ్య, లింగన్న, రాజు, వినోద్, విడిసి సభ్యులు, గొల్ల, కుర్మలు పాల్గొన్నారు.

కదిలిలో సామూహిక కుంకుమార్చన



కదిలి ఆలయంలో సామూహిక కుంకుమార్చన నిర్వహిస్తున్న దృశ్యం

దిలావర్‌పూర్: మండలంలోని కదిలి శ్రీ మాతాన్నపూర్ణ పాపహరేశ్వర స్వామి సన్నిధిలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని సామూహిక కుంకుమార్చన పూజలను నిర్వహించారు. సారంగాపూర్ మండలం బీరవెల్లి శ్రీ శీర్డి సాయిబాబా ఆలయం నిర్వాహకురాలు సాధ్వి అనసూయ మాత నేతృత్వంలో వేదపండితులు శివచరణ్, చంద్రశేఖర్, శంకర్ పంతులు ఆధ్వర్యంలో లలిత శాస్త్రి నామావళి, మహాలక్ష్మి, మహాకాళీ, జ్ఞాన సరస్వతి, అన్నపూర్ణ అష్టోత్తర సామూహిక కుంకుమార్చన పూజలను నిర్వహించారు. భక్తులకు నిర్మల్‌కు చెందిన సుద్దాల విక్రం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు పంచాక్షరి, అలయ ధర్మకర్తల మండల చైర్మన్ సంభాజీరావ్‌పాటిల్, నాగభూషన్, భూమేష్ తదితరులున్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలని ఉపాధ్యాయుల సామూహిక సెలవు


ఖానాపూర్‌లో సామూహిక సెలవు పత్రాన్ని అందిస్తున్న ఉపాధ్యాయులు

ఖానాపూర్: సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది సామూహిక సెలవు పత్రాన్ని శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమన్నకు అందించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ ఒకటన నిరసన దినంగా ప్రకటించిన నేపథ్యంలో ముందస్తుగానే సెలవు పత్రాన్ని అందించినట్లు తెలిపారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని వారంతా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మధుకర్, ఇమ్రాన్‌ఖాన్, సర్పరాజ్, నాజీయా, భోధనేతర సిబ్బంది సునిత, లక్ష్మి తదితరులున్నారు.



సినిమా గైడ్ నిర్మల్

తిరుమల: నేనే రాజు నేనే మంత్రి
వేంకటేశ్: జయ జానకి నాయకా
నారాయణ: ఫిదా

నాణ్యతకు పాతర.. ఆరు నెలలకే గుంతలు



గుండంపల్లి-సముందర్‌పల్లి రోడ్డుపై కంకర తేలిన దృశ్యం

దిలావర్‌పూర్: రహదారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపంతో పనుల్లో నాణ్యత కొరవడింది. ఫలితంగా నిర్మించి ఏడు నెలలకే రోడ్డుపై తారు లేచి గుంతలు పడి అధ్వాన్నంగా మారుతున్నాయి. మండలంలోని రత్నాపూర్ - సముందర్‌పల్లి రోడ్డు అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. మండలంలోని మారుమూలనా ఉన్న రత్నాపూర్ కాండ్లి గ్రామానికి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. పీడబ్ల్యూ రోడ్డు నుంచి రత్నాపూర్ కాండ్లి వయా గుండంపల్లి, సముందర్‌పల్లి గ్రామాల మీదుగా తారు రోడ్డు నిర్మాణానికి రూ.1.20కోట్లు మంజూరు చేసింది. పనులు దక్కించుకున్న గుత్తేదారు గత ఏడాది ఫిబ్రవరిలో పనులు ప్రారంభించారు. ఈ ఏడాది జనవరిలో పూర్తి చేశాడు. గుండంపల్లి నుంచి సముందర్‌పల్లి వరకు రోడ్డు నిర్మించిన ఆరు నెలలకే తారు లేచిపోయి కంకర తేలింది. ఆరు నెలలకే గుంతలు ఏర్పడడంతో రోడ్డుపై ప్రయాణించేందుకు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే మరమ్మతులు చేయకపోతే రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యే ఆస్కారముందని అంటున్నారు. వర్షాలు కురిస్తే రోడ్డు పరిస్థితి మళ్లీ మొదటికే వస్తుందని సముందర్‌పల్లి వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంకర తేలిన రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను కోరుతున్నారు.

భారీ వర్షం కురిస్తే రోడ్డు పాడవుతుంది


- తిరుపతి రెడ్డి, సముందర్‌పల్లి

ఆరు నెలల క్రితమే రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. రోడ్డుపై అక్కడక్కడా తారు లేచి కంకర తేలింది. వర్షం లేని సమయంలోనే ఇలా ఉంటే వర్షం కురిస్తే పిరిస్థితి మరి దారుణంగా ఉంటుంది. అధికారులు వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలి.

తారు రోడ్డని సంబుర పడ్డాం


● భోజన్న, రత్నాపూర్ కాండ్లి

మా ఊరికి తారు రోడ్డు వేశారని సంబుర పడ్డాం. కానీ వేసిన రోడ్డు ఆరు నెలలకే గిట్లయితదని అనుకోలేదు. వాన పడితే రోడ్డు మరింత చేడిపోతుంది. అధికారులు వెంటనే రోడ్డును బాగు చేయించాలి.

నేల స్వభావం వల్లనే రోడ్డు చెడింది

- కమలాకర్, ఎఈపీఆర్

రోడ్డు పనుల్లో నాణ్యత లోపించలేదు. నేల స్వభావం వల్లే రోడ్డు కాస్త కుంగింది. తారు లేచి కంకర తేలిన మాట వాస్త వం. మరమ్మతుల కోసం గుత్తెదారును ఆదేశించాం. త్వరలో మరమ్మతులు చేయిస్తాం.

బీజేపీ బంద్ విజయవంతం


బీజేపీ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు


ఖానాపూర్‌లో ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులు

నిర్మల్‌రూరల్: భీమన్న గుట్టపై ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు వ్యతిరేఖంగా శుక్రవారం బీజేపీ నిర్వహించిన బంద్ విజయవంతమైంది. మండలంలోని తల్వేద, వెంగ్వాపేట్, చిట్యాల్, అనంతపేట్, కొండాపూర్, రత్నాపూర్ కాండ్లి గ్రామాల్లో బీజేపీ నాయకులు పాఠశాలను మూసివేయించారు. అనంతరం బీజేపీ మండలాధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ నిర్మల్ పట్టణంలో ప్రభుత్వ భూమి ఉన్న స్వార్థ ప్రయోజనాల కోసం భీమన్న గుట్టపై సమీకృత కలెక్టరేట్ కార్యాలయాలను నిర్మించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గడ్డం హరీష్, అనిల్, నరేంధర్ తదితరులున్నారు.

నర్సాపూర్ (జి): నిర్మల్ పట్టణ నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ స్థలాల్లో ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలని కోరుతూ బీజేపీ ఇచ్చిన బంద్ నర్సాపూర్ మండలంలో విజయవంతమైంది. రాంపూర్, కుస్లీతో పాటు తదితర గ్రామాల్లో ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలను బంద్ చేసి దుకాణాలను మూసివేసారు.

సోన్: నిర్మల్ జిల్లా కేంద్రంలోనే ప్రభుత్వ స్థలాల్లోనే సమీకృత ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలని కోరుతూ శుక్రవారం బీజేపీ నిర్వహించిన బంద్ మండలంలో విజయవంతమైంది. బీజేపీ దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్ మాట్లాడుతూ భీమన్న గుట్టపై ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మోత్కుపల్లి నరేష్, మైనార్టీ నాయకులు హైమద్‌ఖాన్, ఆకుల మల్లేష్, ఎలాల ముత్యం, తలారీ ప్రభాకర్, రాచకొండ వినోద్, భోజారెడ్డి తదితరులున్నారు.

పెంబి: బీజేపీ ఇచ్చిన బంద్ పిలుపుకు పెంబి మండలంలో సక్సెస్ అయ్యింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు తులాల సదాశివ్, బిజెవైయం జిల్లా ఉపాధ్యక్షులు తులాల శంకర్, రాజేశ్వర్, రాజు, చిన్ని, సురేష్, రాకేష్, మహేశ్, దాసు తదితరులున్నారు.

మామడ: మండలంలోని పొన్కల్ దిమ్మదుర్తి, అనంతపేట్ పలు గ్రామాల్లో బీజేపీ పిలుపునిచ్చిన బంద్ సక్సెస్ అయ్యింది. నిర్మల్ కేంద్రంలోనే జిల్లా కార్యాలయాలను నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు కొడిచెర్ల లింగన్న, కొరిపల్లి లింగారెడ్డి, మరంపెల్లి రాము, మైనార్టీ నాయకులు అబ్బాస్, మౌసిన్ తదితరులున్నారు.

దిలావర్‌పూర్: భీమన్న గుట్టపై ప్రభుత్వకార్యాలయాల సముదాయ నిర్మాణాన్ని నిరసిస్తూ బీజేపీ ఇచ్చిన నిర్మల్ జిల్లా బంద్ పిలుపు దిలావర్‌పూర్ మండలంలో విజయవంతమైంది. బస్సులు నడవకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

● బీజేపీ నాయకుల అరెస్టు

దిలావర్‌పూర్‌లో బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. బీజేపీ మండలాధ్యక్షులు శైలేశ్వర్, బీజేపీ జిల్లా నాయకులు బర్కుంట నరేంధర్, మిట్టపల్లి రాజేంధర్, బీజెవైఎం మండల కన్వీనర్ చెల్ల సాయి, మండల బీజేపీ నాయకులు సాయరెడ్డి, శ్రీకాంత్‌లను దిలావర్‌పూర్, నర్సాపూర్ (జి) ఎస్ఐలు ఎండి ఆసిఫ్, రాం నర్సింహరెడ్డి ఆదుపులోకి తీసుకొని దిలావర్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

కడెం: నిర్మల్ జిల్లా కేంద్రం నుంచి కలెక్టర్ కార్యాలయాన్ని తరలించవద్దని బీజేపీ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు కడెంలో బంద్ విజయ వంతమైంది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు రవీంధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీంధర్ రెడ్డిలు మాట్లాడుతూ నిర్మల్ నుండి కలెక్టరేట్ కార్యాలయాన్ని భీమన్న గుట్టకు తరలించవద్దన్నారు. ప్రభుత్వ భూమి ఉండగా మంత్రి కుటుంబానికి లబ్ధిచేకూర్చేందుకు కార్యాలయాలు తరలించడం సరికాదన్నారు. అనంతరం తహసీల్దార్ నర్సయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల సత్తన్నాయాదవ్, రాజేందర్, నాయకులు పాల్గొన్నారు.

ఖానాపూర్: భీమన్న గుట్టపై ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుపై ప్రభుత్వం తన నిర్ణయం మార్చుకోవాలని ఖానాపూర్ బేజేపీ మండలాధ్యక్షుడు రాజేశేఖర్ డిమాండ్ చేశారు. శుక్ర వారం బీజేపీ ఇచ్చిన జిల్లా బంద్ పిలుపు మేరకు ఖానాపూర్‌లో విజయవంతం అయ్యింది. ఖానాపూ ర్‌లో వ్యాపార సముదాయాలు, పాఠశాలలన్నింటినీ బీజేపీ నాయకులు మూసివేయించారు. పద్మావతి నగర్‌లో, ఖానాపూర్, మెట్‌పెల్లి రహదారిపై బీజేపీ నాయకులు రాస్తారోఖో నిర్వహించి ప్రభుత్వం తీరు పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు తోకల భుచ్చన్న, సింహరాజుల ఆనంద్, ప్రకాష్, మేస సతీష్, కన్నయ్య, తదితరు లున్నారు.

రేపు టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్


నిర్మల్‌స్పోర్ట్స్: ఉమ్మడి జిల్లా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌ను ఈ నెల 20న ఆదిలాబాద్‌లో నిర్వహిస్తామని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి నఫేఖాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలకు అర్హులైన విద్యార్థులు తమ ధృవీకరణ పత్రాలతో ఆదిలాబాద్ జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఇతర వివరాలకు 94407 65485, 77020 35250 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

డిజిటల్ మీటర్లతో దిమ్మతిరిగే విద్యుత్ బిల్లులు



నూతనంగా బిగించిన డిజిటల్ మీటర్

లక్ష్మణచాంద: టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఆరు నెలల క్రితం ఏర్పాటు చేసిన డిజిటల్ మీటర్లతో దిమ్మ తిరిగే బిల్లులు వస్తున్నాయి. దీంతో విద్యుత్ వినియోగదారులంతా బెంబేలెత్తుతున్నారు. గ్రామాలల్లో మీటరు రీడింగు ఆధారంగా ప్రతీ రెండు నెలలకోసారి కరెంట్ బిల్లులను వసూలు చేస్తారు. డిజిటల్ మీటర్ బిగించక ముందు ఉన్న అనలాగ్ మీటర్ బిల్లులతో పోలిస్తే రెట్టింపు బిల్లులు వస్తున్నాయని వినియోగదారులు వాపోతున్నారు. మండలంలోని మునిపెల్లి గ్రామానికి చెందిన ఒక వినియోగదారునికి అనలాగ్ మీటరు ఉన్నప్పుడు రూ.704/- బిల్లు వస్తే, డిజిటల్ మీటరును బిగించిన తర్వాత రూ. 1,278/- బిల్లు వచ్చింది. ఈ విషయంలో విద్యుత్ అధికారులను ప్రశ్నిస్తే తమ కేమీ తెలియదని, రీడింగ్ ప్రకారం బిల్లు కట్టాల్సిందేనని అంటున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిజిటల్ మీటర్లు అనలాగ్ మీటర్ల కంటే వేగంగా రీడింగ్ నమోదు చేయటమే ఇందుకు కారణమని అధికారులే స్పష్టం చేస్తున్నారు. ఇలా ప్రతీ నెల అత్యధికంగా బిల్లు వస్తే తాము కట్టలేక పోతున్నామని పలువురు వ్యక్తం చేస్తున్నారు. పరోక్షంగా ప్రభుత్వమే సామాన్య జనాన్ని దోచుకుంటున్నట్టు అవుతుందని వినియోగదారులు పేర్కొంటున్నారు. సాధరణ వినియోగదారులు జేబులు గుల్ల చేసుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. విద్యుత్‌ను పొదుపుగా వాడుతున్నామని, ప్రభుత్వం డిజిటల్ మీటర్లను పరిశీలించి, మీటర్లను సరిచేయాలని వినియోగ దారులు కోరుతున్నారు.



అనలాగ్ మీటర్‌తో రెండు నెలల బిల్లు రూ.704.20



డిజిటల్ మీటర్‌తో వచ్చిన రెండు నెలల బిల్లు రూ.2191

బిల్లులు అధికంగా వస్తున్నాయి

- గోల్ల రాజన్న, మునిపెల్లి



డిజిటల్ మీటరు బిగించిన తరు వాత విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయి. ఇంతకు ముందు రూ.200 నంచి 400 చెల్లించిన మేమే ప్రస్తుతం రూ.1500 నుంచి 2000 వరకు చెల్లిస్తున్నాము. ఇలా ప్రతీ నెల చెల్లించాలంటే చాలా నష్ట పోతాము. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

ఎన్నిసార్లు చెప్పినా బిల్లులు తగ్గటం లేదు

- చిన్న మమ్మద్, మునిపెల్లి



బిల్లులు అధికంగా వస్తున్నాయని విద్యుత్ అధికారులకు చెప్పినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదు. ఎన్నిసార్లు చెప్పినా రెట్టింపు బిల్లులే వస్తునాయి. డబ్బులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నాం. విద్యుత్‌ను పొదుపుగా వాడిన ఇబ్బంది తప్పటం లేదు.

‘ప్రతీ విద్యార్థికి రుబెల్లా టీకా వేయాలి’


రుబెల్లా టీకాలను వేస్తున్న దృశ్యం

దిలావర్‌పూర్: మండలంలోని మాయాపూర్, ఓడ్డెపల్లి గ్రామాల్లో వైద్య సిబ్బంది శుక్రవారం విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో రాజేశ్వర్ పాండే, ఎఎన్ఎం సునంద, ప్రధానోపాధ్యాయులు గంగయ్య, తక్కన్న తదితరులున్నారు.

మామడ: ప్రతీ విద్యార్థి రుబెల్లా వ్యాధి నిరోధక టీకా వేయించుకోవాలని మండల విద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కస్తూరిబా గాంధీ పాఠశాలలో వ్యాధి నిరోధక టీకాలను వేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ టీకా వలన విద్యార్థులకు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవన్నారు. 15 సంవత్సరాల్లోపు వారికి ఈ టీకాలను వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైధ్యాధికారి అవినాష్, కస్తూరిబా ఎస్‌వో జ్యోతి, సిఆర్‌పి నారాయణ తదితరులున్నారు.

కడెం: కస్తూర్బా బాలికల పాఠశాలలో శుక్రవారం డాక్టర్.మానస ఆధ్వర్యంలో మీజిల్స్, రుబెల్లా టీకాలను వేశారు. విద్యార్థులకు ఎలాంటీ సైడ్ ఎఫెక్ట్స్ ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్‌వో విమల, సూపర్ వైజర్ గోపాల్, కృష్ణవేణి, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, ఆశ వర్కర్లు లక్ష్మి, పార్వతి పాల్గొన్నారు.

‘అంబేద్కర్ భవన నిర్మాణ పాదయాత్రను జయప్రదం చేయాలి’

లక్ష్మణచాంద: జిల్లా కేంద్రంలో రూ. 2కోట్లతో నూతన అంబేద్కర్ భవన నిర్మాణం, స్టడీసర్కిల్ కోసం ఈ నెల 21న లక్ష్మణచాంద నుంచి ప్రారంభిస్తున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి డీ. రాములు, ఉపాధ్యక్షుడు న్యాతకాల ప్రసాద్ అన్నారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం 20 సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులందరూ హామీలు మాత్రమే ఇస్తున్నారన్నారు. భవన నిర్మాణం పూర్తి అయ్యేవరకూ దశలవారి ఉద్యమమం చేపడుతున్నామని స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక, సాధన కమిటీ నాయకులు డీ. రాములు, విజయేంద్ర ప్రసాద్, వెంకటస్వామి, బోడ్డు లక్ష్మణ్, గాజుల రవికుమార్, సిద్దముత్యం, బడిశీలసాగర్, నేర రాజన్న, మండల నాయకులు బాపట్ల ఆశన్న, గోర్రె ఆశన్న, గంగముత్యం, సుంకరి సుధర్శన్, ప్రభాకర్, బోమ్మెన రవి, తదితరులు పాల్గొన్నారు.

‘రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌దే అధికారం’

కడెం: రానున్న రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ నియోజవర్గ ఇంచార్జి హరినాయక్ అన్నారు. కడెంకు చెందిన దాదాపు 150 మంది మైనార్టీ యువకులు సతీష్ రెడ్డి, హరినాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరినాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. 2019లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోళ్ల వెంకటేష్, భరపాటి రమేష్, మల్లేష్ యాదవ్, రఫిక్, వాజీద్ ఖాన్, కాంటెం శంకర్, వెంకటేష్, రియాజుద్దీన్, కిషోర్‌నాయక్, ఇమ్రాన్, ఫైమద్, సచిన్, తదితరులున్నారు.

‘ఉద్యోగ భద్రత కల్పించాలి’

నిర్మల్‌టౌన్: జాతీయ గ్రామీణ నిరుపేద పథకంలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిర్వహిస్తున్న రిలే దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం నిర్మల్‌లో వర్షం కురుస్తున్న గొడుగులు పట్టుకొని వారి దీక్షలను కొనసాగించారు. జిల్లా వ్యాప్త ంగా అన్ని మండలాల్లో అకౌంటెన్స్, కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను వినియోగించుకుంటున్న ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించడంలో జాప్యం చేస్తుందని ఉద్యోగుల సంఘం నాయకులు అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, ఆరోగ్య కార్డులను అందించాలని, మహిళా ఆపరేట్లకు ప్రసూతి సెలవులను ఇవ్వా లన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ ప్రసాద్, రవి, మహేశ్ తదితరులున్నారు.


గొడుగు పట్టుకొని దీక్షలు చేస్తున్న సెర్ఫ్ ఉద్యోగులు

సమాన పనికి సమాన వేతనం కల్పించాలి

● సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు డి. పోశెట్టి


కర పత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

నిర్మల్‌టౌన్: కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యూలర్ చేసి, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పోశెట్టి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్‌లో పని చేస్తున్న ఉద్యోగులందరినీ ప్రభుత్వం హామీ ప్రకారం రెగ్యూలర్ చేయాలని అన్నారు. ఉద్యోగాలు కల్పిస్తామనే పేరుతో ప్రభుత్వం పోలీస్ శాఖలో మాత్రమే భర్తీ చేపడుతుందన్నారు. గ్రూప్ - 2 ఇప్పటి వరకు రెండుసార్లు వాయిదా వేసి నిరుద్యోగులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు మధ్య తగాదాలు సృష్టిస్తున్న ఈ ప్రభుత్వం క్రమబద్దీకరణ సమస్యపై హైకోర్టు నుంచి అభ్యంతరాలు వస్తున్నాయని చెబుతూ తెలివిగా వ్యవహారిస్తుందన్నారు. జివో నంబర్ 16 అమలుకు ఎదురవుతున్న ఆటంకాలను తొలగించాలన్నారు. ఆగస్టు 23న నిర్వహించే ఛలో సెక్రెటెరియట్ ను విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఛలో సెక్రెటెరియట్ కర పత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్‌కె దాదేమియా, జిల్లా నాయకులు ఆనంద్, మోహిన్ తదితరులున్నారు.

‘సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి’


రైతులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న వ్యవసాయాధికారి


పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

నిర్మల్‌రూరల్: రైతులు సేంద్రియ ఎరువులను వాడి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయాధికారి జె.మనోహర్ అన్నారు. శుక్రవారం మండలంలోని తల్వేద గ్రామంలో సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిరోట్ట, పశువుల పెడ, చెరువు మట్టి వాడడం వలన పెట్టుబడి తగ్గడంతో పాటు అధిక దిగుబడి పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈవోలు రవి కుమార్, హర్షిత, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

మామడ: తమ పంటలకు చీడ పీడలు వ్యాపిస్తే తమకు తెలియజేయాలని మండల వ్యవసాయ అధికారి వసంత్‌రావు అన్నారు. మండలంలోని కొరిటికల్ గ్రామంలోని కుంబాల నర్సారెడ్డి పత్తి చేనును ఎఈవోలతో కలిసి సందర్శించారు. పత్తికి సోకిన చీడ పురుగుకు మందును పిచ్‌కారి చేయాలన్నారు. రైతులకు మండల వ్యవసాయ కార్యాలయంలో ఎప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈఓలు సుష్మిత, దివ్య, శివ, పవన్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

యూరియా కొరత లేకుండా అన్ని చర్యలను చేపట్టాము


ఎండీ ఇబ్రహీం అనీస్, ఏడీఏ

ఆంధ్రజ్యోతి: ఖానాపూర్‌లో వారం రోజులుగా యూరియా దొరకడం లేదని రైతులు చెబుతున్నారు. కొరతను అధిగమించేలా చర్యలు తీసుకుంటున్నారా?

అధికారి: సత్తన్‌పెల్లి పీఏసీఎస్, పెంబి, కడెం మండలాల్లో యూరియాను అందబాటులో ఉంచాం. శుక్రవారం సాయంత్రంలోగా ఖానాపూర్ పీఏసీఎస్‌కు రెండి లారీల యూరియా రానుంది.

ఆంధ్రజ్యోతి: రైతు సమగ్ర సర్వే ద్వారా సేకరించిన వివరాలను కంప్యూటరీ కరించారా?

అధికారి: ఇప్పటి వరకు సేకరించిన వివరాలన్నింటిని కంప్యూటరికరించాం. గ్రామాల్లో అందుబాటులో లేని రైతులు, మరణించిన వారి వివరాలను రెవెన్యూ అధికారులకు అందిచాం. నమోదు చేసుకోని రైతులు వ్యవసాయాధికారి కార్యాలయంలో పూర్తి వివరాలను అందజేయాలి.

ఆంధ్రజ్యోతి: ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు ఏమెనా సూచనలు, సలహాలు అందజేస్తారా?

అధికారి: అందబాటులో ఉన్న ఏఈవోల ద్వారా ఏ పంటకు ఎంత మేరకు రసాయనిక ఏరువులు వాడాలనే విషయాలను రైతులు స్పష్టంగా తెలుసుకుని వాడితే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించవచ్చు.

- ఖానాపూర్

ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

కుభీర్: ఆగస్టు 15వ తేదీన రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ మోహన్‌సింగ్‌కు శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోరేకర్ బాబు, టీఆర్ఎస్ నాయకులు పుప్పాల పీరాజీ, నాగలింగం, నర్సప్ప, వార్డు సభ్యులు, కారోబార్‌లు ప్రకాశ్, బాబన్నలు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అడుగుజాడల్లో నడువాలి: ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ముథోల్: బహుజన నేత సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరు నడుచుకోవాలని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం ముథోల్‌లోని నయాబాది వద్ద శుక్రవారం ముథోల్‌గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాపన్నగౌడ్ పేద ప్రజల అభ్యున్నతి కోసం బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పని చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గౌడ జన హక్కుల పోరాట సమితి నాయకులు అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం గౌడ కులస్థుల అభ్యున్నతి కోసం నయా పైసా కూడా కేటాయించలేదని గౌడుల అభ్యున్నతి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీనర్సాగౌడ్, ఎంపీపీ అనూష సాయిబాబా, స్థానిక సర్పంచ్ అనిల్, ప్రజాప్రతినిధులు ఎజాజ్, సురేందర్‌రెడ్డి, ఉబేదుల్లాఖాన్, గౌడ సంఘం నాయకులు డా.రామకృష్ణాగౌడ్, దేవేందర్‌గౌడ్, మురళీగౌడ్, రమాగౌడ్, శంకర్‌గౌడ్, బాబాగౌడ్, పీసర గోపాల్‌గౌడ్, సతీష్ గౌడ్, అంజాగౌడ్, సాయిబాబాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రవిగౌడ్, నగేష్‌గౌడ్, రోళ్ళ రమేష్, రమేష్, మురళీగౌడ్‌లు పాల్గొన్నారు.

భైంసాలో..

భైంసా: పట్టణంలోని కేఎస్ గార్డెన్స్‌లో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367 జయంతి వేడుకలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో టీవీవీ జిల్లా చైర్మన్ విజయ్‌కుమార్, వివిధ సంఘాల, పార్టీల నేతలు డా. ముష్కం రామకృష్ణగౌడ్, చాకేటి లస్మన్న, జె.రాజు, ఎం. హరిత, శ్రీనివాసరాజు, షేక్ అంజాద్, జవారే రాహుల్ సుంకెట మహేష్‌బాబు, ఎం పీటీసీ సుమేగ్‌లు పాల్గొన్నారు.

పండుగ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి: ఆర్డీవో

భైంసా: భక్తి శ్రద్ధలతో ఆనందోత్సహాల మధ్య పండుగ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆర్డీవో రాజు, డీఎస్పీ అందె రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం పండుగ వేడుకల నిర్వాహణపై వివిధ ప్రభుత్వ శాఖలు, మున్సిపల్ అధికార, పాలక వర్గాలతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయక చవితి, బక్రీద్ పర్వ దినాలను శాంతి యుత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. వినాయక చవితి వేడుకల నిర్వాహణకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రణాళికబద్ధమైన బందోబస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. మున్సిపల్ కమిషనర్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్ మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల నిర్వాహణకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా తగు చర్యలు చేపడుతున్నామన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవ శోభయాత్ర రూట్, నిమజ్జనం నిర్వహించే గడ్డెన్న వాగు ప్రాజెక్టు వద్ద పరిశీలనలు జరిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుభాష్‌చంద్ర, టౌన్ సీఐ రఘు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలి: డీఎస్పీ

ముథోల్: ప్రతీ ఒక్కరు శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకొని పోలీసులకు సహకరించాలని భైంసా డీఎస్పీ అందె రాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ముథోల్‌లోని శివరంజని ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడారు. వినాయక చతుర్థి, పొలాల అమావాస్య పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా ఆర్డీవో రాజు, ఎంపీడీవో నూర్‌మహ్మద్, తహసీల్దార్ లోకేశ్వర్‌రావు, సీఐ రఘుపతి, ఎస్ఐ శ్రీనివాస్, ట్రాన్స్‌కో ఏఈ ఇస్మాయిల్, నాయకులు పోతన్నయాదవ్, ఖాలీద్, ఎంఎ కవి, సర్పంచ్‌లు తిరుపతిరెడ్డి, విట్టల్, పోశెట్టిలున్నారు.

ప్రతీ ఒక్కరికి ఎంఆర్ వ్యాక్సిన్‌లు వేయాలి

భైంసారూరల్: ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రెండవ రోజైన శుక్రవారం భైంసాలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో మురళీ కృష్ణ ప్రారంభించారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు వయసు గల బాలబాలికలందనికీ ఎంఆర్ వాక్సిన్ వేయాలని ఆయన సూచించారు.

కుభీర్‌లో..

కుభీర్: మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌ను 15 సంవత్సరాలలోపు వయసు వారికి వేయించాలని ఎల్‌బీఎం పాఠశాల ప్రిన్సిపల్ లింగేశ్వర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది టీకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోరేకర్ బాబు, పార్డి(బి) సర్పంచ్ మల్లన్న, ఎంపీటీసీ సభ్యులు కానోబా, టీఆర్ఎస్ నాయకులు తూమ్ రాజేశ్వర్, అనిల్‌లున్నారు.

కుంటాలలో..

కుంటాల: మండల కేంద్రం కుంటాలలోని స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం వైద్య సిబ్బంది మీజిల్స్, రూబెల్లా టీకాలను వేశారు. 15 సంవత్సరాల లోపు వయసు గల విద్యార్థినీ, విద్యార్థులకు ఈ టీకాలు వేయడం జరుగుతుందన్నారు.

చాలీ చాలని వేతనాలతో సీఆర్‌పీల ఇబ్బందులు

- తక్కువ వేతనం.. ఎక్కువ పని భారం
- వేతనాలు పెంచి ఆదుకోవాలని సీఆర్‌పీల వినతి..



విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న సీఆర్‌పీ

కుభీర్: పాఠశాల విద్య పటిష్టతలో భాగంగా పని చేస్తున్న సీఆర్‌పీ(క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్)లు చాలీ చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారు. కాంట్రాక్టు సిబ్బందిని క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనమివ్వాలని సీఆర్‌పీలు డిమాండ్ చేస్తున్నారు. రాజీవ్ విద్యామిషన్ ఎస్ఎస్ఏ ద్వారా చేపట్టిన విద్యాభివృద్ధిలో భాగంగా 2003 నుంచి విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడానికి రిసోర్స్ పర్సన్‌లను నియమించారు. ఒక్కో కాంప్లెక్స్ పరిధిలో 12 నుంచి 15 పాఠశాలలుంటాయి. సీఆర్‌పీలు 2012 నుంచి విధులు నిర్వహిస్తున్నారు. ప్రారంభంలో రూ.6500 వేతనాలు అందజేశారు. ప్రస్తుతం రూ.11,400 వేతనం చెల్లిస్తున్నారు. ప్లానింగ్ అప్రూవల్ బోర్డు నిర్ణయించిన ప్రకారం రూ.16,200 ఇవ్వాల్సి ఉండగా తక్కువ వేతనమిస్తున్నారు. నియామక సమయంలో డిగ్రీ, డీఈడీ, పీజీ, టెట్ విద్యార్థులతో రోస్టర్ విధానంలో భర్తీ చేశారు.

సీఆర్‌పీల విధులు..

క్లస్టర్ పరిధిలోని పాఠశాల్లో నెలకు రెండు సార్లు తప్పని సరిగా సందర్శించడం ఆయా పాఠశాలల సమాచారాన్ని సేకరించడం, అధికారులకు చేర వేయడం, పాఠశాలలకు మండల విద్యావనరులు కేంద్రానికి అనుసంధానకర్తగా పని చేయాల్సి ఉంటుంది. ప్రతీ పాఠశాలలో మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాలు నిర్వ హి స్తూ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజలకు తెలియపరచడం, బడి బయట పిల్లలను బడిలో చేర్పించడం డ్రాపౌట్స్ లేకుండా చూడటం, ఏకోపాధ్యాయుడు ఉన్న పాఠశాలలో టీచర్లు సెలువులపై వెళ్లినప్పుడు అక్కడ ఉపాధ్యాయులుగా వ్వవహరించడం మధ్యాహ్న భోజనం అమలు పరచడం వంటివి చూసుకోవాలి. పాఠశాలల విద్యాభివృద్ధికి కృషి చేస్తూ ఐదు సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న సీఆర్‌పీలకు ఇప్పటికీ చాలిచాలని వేతనాలే అందుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే సీఆర్‌పీ ప్రకారం వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు.

సీఆర్‌పీలను క్రమబద్ధీకరించాలి..



5సంవత్సరాలుగా సీఆర్‌పీలు చాలీచాలని జీతాలతో పని చేస్తున్నారు. భారం పెరిగినా విద్యాభివృద్ధికి పాటు పడుతున్నాం. ప్రతీ రోజు పాఠశాలలు సందర్శించాల్సి ఉంటుంది. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఉపాధ్యాయులు హాజరు కాకుంటే అక్కడికి వెళ్లి సీఆర్‌పీలు విద్యార్థులకు బోధించాల్సి ఉంటుంది. వెంటనే క్రమబద్ధీకరించాలని ప్రభుత్వానికి కోరుతున్నాం.

పుప్పాల ఆనంద్, సీఆర్‌పీ, కుభీర్

సమానవేతనం చెల్లించాలి..



సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. స్కూల్ అసిస్టెంట్ హోదాకు గల అర్హతలతో మమ్మల్ని నియమించారు. స్కూల్ అసిస్టెంట్లకు ఇచ్చే వేతనం ఇవ్వాలి. సీఆర్‌పీలకు రెగ్యులర్‌రైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. మహిళ సీఆర్‌పీలకు ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన విధంగా మెటర్నటీ సెలవులు ఇవ్వాలి.

గంగాధర్, సీఆర్‌పీ, పల్సి క్లస్టర్

డివిజన్‌లో బంద్ ప్రశాంతం

- భైంసాలో పాక్షికంగా బంద్..
- ఆయా మండలాల్లో బీజేపీ శ్రేణుల నిరసన..



ముథోల్‌లో విద్యాసంస్థలను బంద్ చేస్తున్న దృశ్యం

భైంసారూరల్: నిర్మల్ జిల్లాలో సమీకృత కార్యాలయాల స్థల ఎంపిక కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు నిరసనగా బీజేపీ ఇచ్చిన బంద్ పిలుపుకు శుక్రవారం భైంసాలో పాక్షికంగా బంద్ పాటించారు. ఉదయం బీజేపీ నాయకులు ఆర్టీసీ డిపోకు వెళ్లి బస్సులను నడపరాదని అడ్డుకున్నారు. అనంతరం భైంసాలో ర్యాలీగా వెళ్లి నాయకులు వ్యాపార సంస్థలకు మూసివేయించారు. బలవంతంగా వ్యాపార సంస్థలకు మూసి వేయించడం పట్ల పోలీసులు పలువురి నాయకులను అరెస్ట్ చేసి పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఉదయం నుంచి 12 గంటల వరకు బంద్ పాటించిన దుకాణలు తిరిగి తెరుచుకున్నాయి. కాగా పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు బంద్ పాటించాయి. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు రవిపాండే, నిజాం వేణుగోపాల్‌తో పాటు పట్టణ కార్యకర్తలున్నారు.

ముథోల్‌లో..

ముథోల్: బీజేపీ శుక్రవారం నిర్వహించిన బంద్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. బీజేపీ అధ్యక్ష, కన్వీనర్‌లు సతీష్‌గౌడ్, ధర్మపురి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ప్ర భుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలను, పలు వ్యాపార సముదాయాలను మూసివేయించి తమ నిరసనను వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్, పోతన్న, విజయ్, గంగాధర్, రాజు, నవీన్‌లున్నారు.

లోకేశ్వరంలో..

లోకేశ్వరం: మండల కేంద్రం లోకేశ్వరంతో పాటు పలు గ్రామాల్లో బీజేపీ తలపెట్టిన జిల్లా బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బంద్ ప్రశాంతంగా జరిగింది. బీజేపీ నాయకులు పాఠశాలలు, కార్యాలయాలను మూసి వేయించారు. దీంతో మండలంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గంగాధర్, హరీష్, శ్రీనివాస్, శివలున్నారు.

కుభీర్‌లో..

కుభీర్: బీజేపీ పార్టీ పిలుపు మేరకు శుక్రవారం బంద్ పాక్షికంగా కొనసాగింది. ఈ సందర్భంగా మండలంలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, వాణిజ్య, వాపార సముదాయాలను మూసివేయించారు. ఈ బంద్‌లో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కుంటాలలో..

కుంటాల: బీజేపీ ఇచ్చిన బంద్ మండలంలో శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. వ్యాపార, వాణిజ్య సముదాయాలు, సహా బ్యాంకులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను కూడా బీజేపీ కార్యకర్తలు మూసివేయించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లక్ష్మణ్‌పటేల్, జుట్టు వెంకటరమణ, రవి, శ్రీనివాస్, సంజీవ్, నర్సయ్య, శ్రీను, సత్తయ్య, రాజశేఖర్‌రెడ్డిలున్నారు.

ప్రభుత్వ పాఠశాలకు రూ. 10వేల విరాళం

భైంసారూరల్: పట్టణంలోని పిప్రి మండల పరిషత్ పాఠశాల అభివృద్ధి కోసం సాక్షి ఆసుపత్రి నిర్వాహకులు భోస్లే కిషోర్‌పటేల్ రూ.10వేల చెక్కును అందజేశారు. పాఠశాలలో 2 వందల మంది విద్యార్థులు పుస్తకాలు కొనుగోలు చేసేందుకు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాలలో చదువులు నేర్పే ఉపాధ్యాయులు డబ్బులు పోగు చేసి విద్యార్థులకు పుస్తకాలను అందించారు. పుస్తకాలను ఎంఈవో సదానందం, విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో చందులాల్‌పటేల్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌లున్నారు.

నేడు పీఆర్‌టీయూ సర్వసభ్య సమావేశం

భైంసారూరల్: మండల పీఆర్‌టీయూ సర్వ సభ్య సమావేశాన్ని శనివారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు పీఆర్ టీయూ అధ్యక్ష, కార్యదర్శులు బి.గజ్జా రాం, ఎ.గోపాల్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహిస్తామన్నారు.

ఇంటర్వ్యూ

ఉపాధి హామీలో ఫాం పాండ్స్



శివలింగయ్య, ఏపీవో లోకేశ్వరం

ఆంధ్రజ్యోతి: ప్రస్తుతం ఉపాధి హామీలో ఏలాంటి పనులను ప్రాధాన్యత ఇస్తున్నారు..?

అధికారి: ప్రస్తుతం ఉపాధి హామీలో వ్యవసాయ తోటల్లో ఫాంపాండ్స్‌ను నిర్మించడానికి ప్రాధాన్యతనిస్తున్నాం. ప్రతి ఒక్క రైతుకు ఫాంపాండ్స్ గురించి అవగాహన కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఫాంపాండ్స్‌తో లాభాలు ఏ మిటి..?

అధికారి: ముఖ్యంగా ఫాంపాండ్స్‌తో రైతులకు అధిక ప్రయోజనాలున్నాయి. వర్షపు నీరు వృధాగా పోకుండా ఈ ఫాంపాండ్‌లో నిల్వ ఉంచగల్గుతం, దీని వల్ల భూగర్భ జలల పెరుగుదల దోహదపడుతుంది. కొన్ని సార్లు నీటి కొరత ఏర్పడితే ఈ గుంతలోంచి నీటిని వినియోగించుకోవచ్చు.

ఆంధ్రజ్యోతి: ఏరువు గుంతలను చేపడుతున్నారా.?

అధికారి: ఇది వరకు ఉపాధి హామి పనుల్లో కూలీ కల్పించడం ఫాంపాండ్స్‌ల నిర్మాణంతో పాటు, సేంద్రీయ ఎరువుల నిల్వల కోసం ఎరువు గుంతల నిర్మాణాన్ని చేపడుతున్నాం. ఎరువు గుంతతో రైతులు పంట పొలాల్లో పెడను, వృధాను వేరు చేసి గడ్డి, చెత్త, చెదారాన్ని ఈ గుంతల్లో నిల్వ చేసుకుంటే మంచి సేంద్రీయ ఎరువుగా రైతులకు ఉపయోగపడుతుంది. రైతులు ఈ సేంద్రీయ ఎరువులను పంట పొలాలకు వాడుకునే వీలుటుంది.

-లోకేశ్వరం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1,8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

● దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి ● ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రేంగాంధీ

మంచిర్యాల క్రైం : ప్రభుత్వం ఆర్యవైశ్యుల కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను వెయ్యి కోట్లతో ఏర్పాటు చేసి ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పడాలని ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రేంగాంధీ అన్నారు. శుక్రవారం ఐబీ చౌరస్తా వద్ద ఆర్యవైశ్యుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఒక్క రోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి ఆధ్వర్యంలో ముందుగా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఐబీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్ష శిబిరంలో ఆయన మాట్లాడుతూ దామాషా ప్రకారం ఆర్యవైశ్యులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు గడిచినప్పటికీ ఆర్యవైశ్యులు నిరుపేదలుగానే ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తమ వంతు కృషి చేశామని. సీఎం కేసీఆర్ అన్ని కులాలను ఆధరించిన విధంగా తమను కూడా ఆధరించాలన్నారు. ఆర్యవైశ్యుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చకినారపు అనీల్‌కుమార్, నాయకులు పూర్ణచందర్, నవీన్‌కుమార్, రాఘవేంద్ర, జిల్లా నాయకులు కిరణ్‌కుమార్, సంతోష్, లచ్చన్న, గోగుల నగేష్, తదితరులు పాల్గొన్నారు.



నిరాహార దీక్షల్లో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

'నేటి నుంచి ఏబీవీపీ కార్యకర్తల సమావేశం'



మాట్లాడుతున్న ఏబీవీపీ రాష్ట్ర నాయకులు

బెల్లంపల్లి టౌన్: శని, ఆదివారాల్లో బెల్లంపల్లి పట్టణంలోని మహేశ్వరి భవన్‌లో పాత జిల్లా స్థాయి ఏబీవీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమాల్‌కుర్ నిరంజన్ తెలిపారు. శుక్రవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏబీవీపీని పటిష్ట పరిచేందుకు బెల్లంపల్లిలో ఏబీవీపీ నాలుగు జిల్లాల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో విద్యారంగ సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వ వైఖరి, ఏబీవీపీ చేపట్టే పోరాటం, తదితర విషయాలపై చర్చించి పోరాట కార్యక్రమం రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు కృష్ణదేవ రాయులు, రాష్ట్ర కమిటీ సభ్యుడు నాయిని మురళి శ్రావ ణ్, రాష్ట్ర కమిటీ నాయకుడు రంజిత్‌కుమార్, బెల్లంపల్లి ప్రాంత నాయకులు మంథెన హిమవంతు, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ సేవలు అభినందనీయం

ఆసిఫాబాద్‌రూరల్: కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ సాజీద్ సేవలు అభినందనీయమని టీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండీ మహమూద్ అన్నారు. వక్ఫ్‌బోర్డు ఇన్స్‌పెక్టర్ సాజీద్ నిర్మల్ జిల్లాకు బదిలీపై వెళ్లుతుండడంతో శుక్రవారం స్థానిక మైనార్టీ జిల్లా కార్యాలయంలో ఆయనను పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు ఆస్తులను పరిరక్షించడంలో సాజీద్ ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు అహ్మదబీన్‌అబ్దుల్లా, కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు తారీఖ్, టీఆర్ఎస్ నాయకులు అన్సార్, నిసార్, ఆఫ్సర్, జాకీర్, అలీ, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

బెల్లంపల్లి టౌన్: జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియా ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు, సెంటిమేరి ఉన్నత పాఠశాలలో చదువుతున్న మరో విద్యార్థి ఎంపికయ్యారు. శుక్రవారం పట్టణంలోని బజార్ ఏరియా ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ భారతి మాట్లాడుతూ జాతీయ పోటీలకు దాసరి సంహిత (7వ), ప్రశాంత్‌రాజు (9వ), గుండారపు రిత్విక్ (6వ), సాయి యశ్వంత్ (8వ), అజయ్ 10వ తరగతి, పట్టణంలోని సెంటిమేరి ఉన్నత పాఠశాలకు చెందిన 3వ తరగతి విద్యార్థిని సాయిప్రసన్న ఎంపికైనట్లు ఆమె వివరించారు. సెప్టెంబర్ 6నుంచి 10వ తేదీ వరకు చత్తీస్‌గడ్‌లోని రాయిపూర్‌లో జరిగే అండర్ -15 జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో వీరు పాల్గొంటారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ రాజుమహ్మద్, కోచ్ మల్లెపల్లి జితేందర్, పాల్గొన్నారు.


కిక్‌బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

● గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంథల్ రాథోడ్


సమావేశంలో మాట్లాడుతున్న ఇంథల్ రాథోడ్

దండేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం యువత, ప్రజలకు ఇస్తున్న హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంథల్ రాథోడ్ అన్నారు. దండేపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ గత మూడేళ్లలో నిరుద్యోగులకు ఉద్యోగఅవకావాలు కల్పిస్తామని చెప్పడం తప్ప వాటిని అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికెనా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించి , దామాషా ప్రకారం రిజర్వేషన్ పెంచిన తర్వాత బ్యాక్‌లాక్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు గారడి మాటలతో నిరుద్యోగులను మోసం చేస్తూ చీటికిమాటికి నోటిఫికేషన్ ఇస్తున్నారని అన్నారు. దీంతో ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా టీఆర్ఎస్ ప్రభుత్వం స్పందించి ఇటీవల 80వేల ఉద్యోగుల నోటిఫికేషన్‌ను ఇచ్చిన హామీని ఈ ఎడాదిలోనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య కవిందర్‌నాయక్, జిల్లా నాయకులు మాలవత్ అశోక్‌నాయక్, భూక్యా సతీష్‌నాయక్, రాకేష్, తిరుపతి, శ్రీనివాస్‌నాయక్ ఉన్నారు.

సర్వ సభ్య సమావేశం ఉత్తదే!

● ఆలస్యంగా హాజరైన ముగ్గురు కలెక్టర్లు ● పది మందికి ఇద్దరు ఎమ్మెల్యేల హాజరు ● నామమాత్రంగా సమావేశం



జడ్పీ చైర్‌పర్సన్ శోభారాణికి వినతిని అందజేస్తున్న మహిళా సభ్యురాలు

ఆదిలాబాద్‌టౌన్: ఉమ్మడి జిల్లా ప్రజా సమస్యలను పరిష్కరించాడానికి, సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుతున్నాయా లేదా అనే అంశాలను సభాదృష్టికి తీసుకొచ్చేందుకు మూడు నెలలకు ఒక సారి నిర్వహించే జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం సర్వం ఉత్తదిగానే అన్నట్లుగా ముగిసింది. ఉదయం 10.30గంటలకు ప్రారంభం కావాల్సిన సర్వసభ్య సమావేశం 11.30గంటలకు కానీ పూర్తిగా ప్రారంభంకాని పరిస్థితి. ప్రజా ప్రతినిధులు, ముగ్గురు కొత్త జిల్లాల కలెక్టర్లు ఆలస్యంగా సమావేశానికి హాజరయ్యారు. ముందుగా అటవీశాఖకు సంబంధించిన హరతహారం కార్యక్రమంపై సమీక్షను నిర్వహించారు. అనంతరం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దానికి అనుబంధంగా ఉన్న శాఖలపై నామ మాత్రంగానే చర్చించిన ప్రజాప్రతినిధులు, అధికారులు మాటలతోనే ముగించారు. కొందరు జిలా స్థాయి అధికారులకు బదులుగా ఆఫీసు కింది స్థాయి ఉద్యోగులు హాజరై సాధించిన ప్రగతిని వివరించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి దళిత అభివృద్ధిశాఖ, జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ, ఆత్మ, మార్క్‌ఫెడ్, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, పశు సంవర్ధక శాఖల అంశాలపై చర్చ కేవలం నిమిషాల్లోనే ముగిసింది. స్త్రీ శిశు సంక్షేమ శాఖపై జరిగిన చర్చలో కొంత మంది కాంట్రాక్టర్లు అక్రమాలకు పాల్పడి పిల్లలకు అందించే పోషక పదార్థాల అక్రమాలకు పాల్పడుతున్నారని, పాడైన కోడిగుడ్లు సరఫరా చేస్తున్నారని ఫోరం సభ్యులు మంత్రి, జడ్పీ చైర్‌పర్సన్, కలెక్టర్ల దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తప్పా కలెక్టర్లతో పాటు ఇతర ఆయా శాఖల జిల్లా అధికారులు తమకేమీ పట్లనట్లు వ్యవహరించడం పలువురిని హాస్యానికి గురి చేసింది. మరుగుదొడ పెండింగ్ బిల్లులను చెల్లించడం లేదని పలువురు సభ్యులు మంత్రి దృష్టికీ తీసుకువచ్చారు.

● ప్రోటోకాల్ పాటించక పోతే రాజీనామా!

జిల్లాలో జడ్పీటీసీలుగా ఎన్నికయ్యామనే పేరే తప్పా నిధులు, విధులు లేవని, కనీసం సంక్షేమ పథకాలకు హాజరయ్యేందుకు అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని కేవలం జడ్పీటీసీలను సర్వసభ్య సమావేశంలో ఫోరం నింపడానికే సమాచారం ఇస్తున్నారని జడ్పీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. హరితహారంలో అందరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వం ఒక పక్క పిలుపునిస్తుంటే తమకు సమాచారం ఇవ్వకుండానే హరితహారం కార్యక్రమాన్ని చేస్తున్నారన్నారు. దీనిపై సమాధానం కావాలని దిలావర్‌పూర్ జడ్పీటీసీ సభ్యురాలు మంత్రి, కలెక్టర్లు, అధికారులను ప్రశ్నించారు. ఆయా కలెక్టర్లు నవ్వడంతో జడ్పీటీసీలంటే చులకనగా ఉందా? తమకు సరైన గుర్తింపునివ్వక పోతే వచ్చే సమావేశానికి రాజీనామా చేస్తామని హెచ్చరించారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి స్పందించి ఇకపై జడ్పీటీసీలకు, ఫోరం సభ్యులకు ఏ ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వానించాలని ఆదేశించారు. వేమనపల్లి, మంచిర్యాల, దండెపల్లి, మందమర్రి, ఉట్నూర్, ఖానాపూర్, ఇంద్రవెల్లి మండలాల జడ్పీటీసీలు ఇసుక మాఫియాలో అధికారులు భాగస్వాములవుతున్నారన్నారు. ఆలయాల ధ్వజ స్థంభాలు, ప్రభుత్వ భవనాల నిర్మాణం కోసం అనుమతితో తీసుకు వస్తున్న కలుపను, ఇసుకను పట్టుకొని వాహనాలను సీజ్ చేస్తున్నారని మంత్రికి వివరించారు. దీంతో అటవీ శాఖాధికారులపైఆగ్రహం వ్యక్తం చేశారు.

నియోజక వర్గాల్లోని ప్రజ సమస్యలపై చర్చించేందుకు రావాల్సిన ఉమ్మడి జిల్లాలోని పది ఎమ్మెల్యేలకుగాను కేవలం బోథ్, ఖానాపూర్ నియోజక వర్గాలకు చెందిన ఎమ్మెల్యే రాథోడ్‌బాపురావ్, రేఖానాయక్ మాత్రమే హాజరయ్యారు. సాయంత్రం 5గంటలకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ పురాణం సతీష్ హాజరయ్యారు.

● ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయన్న ఎమ్మెల్సీ, ఎంపీపీ

జిల్లా సర్వసభ్య సమావే శానికి ఆలస్యంగా హాజరైన ఎమ్మెల్సీ పురాణం సతీష్ ఒక్కసారిగా ప్రభుత్వ స్థలాలపై లేవనెత్తడంతో వాడి వేడి సంతరించుకుంది. అప్పటి వరకు చప్పగా సాగిన సమావే శంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం భూములు కబ్జాకు గురవుతున్న అంశాన్ని లేవనెత్తడంతో అధికారుల నోటమాట రాలేదు. ల్యాండ్ కబ్జాలు పెరిగి పోతున్న అధికారులు కళ్లప్పగించి చూస్తున్నారని ఎమ్మె ల్సీ పురాణం సతీష్, మంచి ర్యాల ఎంపీపీ సత్యనారాయణ మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ జాగా ప్రైవైట్ పాగా అన్న కథనం మంచిర్యాల జిల్లా ఆంధ్రజ్యోతి దినపత్రి కలో కథనం ప్రచురితమైనా ఇంత వరకు ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శ నమని మండిపడ్డారు. అటు ఆసిఫా బాద్ జడ్పీటీసీ కొయ్యల హేమాజి సైతం ఆసిఫాబాద్ జిల్లాలో కంపు కొడుతున్న ప్రభుత్వ ఆసుపత్రి ఆంధ్ర జ్యోతి దిన పత్రికలో వచ్చిన కథనాన్ని సమావేశంలో మంత్రి ఐకే రెడ్డికి చూపించారు. వెంటనే దీనికి సమా ధానాలు చెప్పాలని ప్రజలకు వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అటు ఇరిగేషన్, విద్య, వైద్య, ప్రధాన శాఖల్లో అధికారులు నిర్లక్ష్యాన్ని మాను కొని ప్రజా సంక్షేమం కోసం పాటు పడాలని అధికారు లకు సూచించారు.

● స్టాండింగ్ కమిటీ సమావేశానికి హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఉమ్మడి జిల్లాలా ఆధారంగా జరుగుతున్న స్టాండింగ్ కమిటీ సమావేశం, జిల్లా సర్వసభ్య సమావేశానికి ఫోరం సభ్యులతో పాటు అధికారులు పూర్తి స్థాయిలో హాజరు అవ్వాలి. కానీ గత నెలలో జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశానికి ఏకంగా 67 మంది జిల్లా స్థాయి అధికారులు హాజరుకాక పోవడంతో ఎంపీ గోడం నగేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా జిల్లా కలెక్టర్లు, జడ్పీ చైర్‌పర్సన్ అనుమతి తీసుకోకుండా స్టాండింగ్ కమిటీ సమావేశానికి హాజరు కాని 67 మంది అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయా జిల్లా కలెక్టర్లు అధికారుల జాబితాను తమకివ్వాలని జడ్పీ సీఈఓను కోరారు. ఇలాంటి చర్యలకు పాల్పడితతే అధికారులు జిల్లాలో పని చేయాల్సిన అవసరం లేదన్నారు. సబ్సిడీ రుణాలపై పలువురు మధ్యవర్తులు లబ్ధిదారులను కాకుండా బ్యాంకర్లతో కలిసి అవినీతికి పాల్పడుతున్నారన్న అంశంపై నిర్మల్ జిల్లా కలెక్టర్ ఇలంబరిది స్పందించి అర్హులైన లబ్ధిదారులకు వారి అకౌంట్లలో జమచేయాలని కలెక్టర్ ఇలంబరిది అన్నారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లయితే తమ దృష్టికి తీసుకు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్పొరేషన్లలో దరఖాస్తు పెట్టుకున్న ప్రతీ లబ్ధిదారుడు మోస పోకుండా చూడాలని సూచించారు. చివరి వరకూ అంతా అధికార పక్షం వారే ఉండడంతో సమావేశం చివరకు తూతూ మంత్రంగానే ముగిసి పోయింది. చివరకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షే మం కోసం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అనేక సంక్షే మ పథకాలు పారదర్శకంగా ప్రజలకు చేరవేసేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. సంక్షేమ పథకాల్లో అక్రమాలు, అవినీతికి పాల్పడిన ప్రభుత్వానికి చెడ్డ తీసుకురావొద్దని హెచ్చరించారు.

‘ఫార్మా’ రాకెట్‌పై కూపీ!

● కామారెడ్డి నుంచి దొడ్డి దారిన దిగుమతి ● దగ్గు మందు పట్టివేతతో గుట్టు రటు

(ఆంధ్రజ్యోతి, నిర్మల్)

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను కేంద్రంగా చేసుకొని గత కొద్ది రోజుల క్రితం వరకు సాగిన ఫార్మా రాకెట్‌పై కేంద్ర ప్రభుత్వం సీనియర్‌గానే స్పందిస్తోంది. రోగులు, సాధారణంగానే వినియోగించే ఓ బ్రాండ్ దగ్గు మందు భాగోతాన్ని ఇప్పటికే పోలీసులు, సంబంధిత శాఖ విజిలెన్స్ విభాగంలో వెలుగులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. దగ్గు మందు ఓ రకమైన ఉత్ప్రేరకం కావడంతో దీనిని చాలా మంది మత్తు కోసం కూడా వినియోగిస్తుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని బ్రాండెడ్ దగ్గు మందులకు మత్తు కోసం అలవాటు పడి బానిసలుగా మారిపోయినవారున్నారు. అయితే ఇక్కడి దగ్గు మందులకు బంగ్లాదేశ్‌లో పెద్ద ఎత్తున డిమాండ్ ఉన్నట్లు చెబుతున్నారు. కోల్‌కతాకు చెందిన కొంతమంది దళారులు నిజామాబాద్ జిల్లా కామారెడ్డి నుంచి దగ్గు మందులను పెద్ద సంఖ్యలో తరలించుకు వెళుతున్నట్లు అప్పట్లో వెలుగులోకి వచ్చింది. కాగా కొంతమంది కామారెడ్డికి చెందిన ఫార్మా స్యూటికల్ ఏజెన్సీ నిర్వహకులు ఇతర జిల్లాలకు కేటాయించిన కోటా మందులను ఆ జిల్లాలకు పంపకుండా కోల్‌కతా దళారులకు విక్రయించినట్లు అప్పట్లో నిర్ధారణకు వచ్చారు. అలా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబందించి దాదాపు లక్షకు పైగా మందు సీసాలను అక్రమంగా తరలించినట్లు సమాచారం. ముఖ్యంగా నిర్మల్ జిల్లా కేంద్రానికి సంబందించిన కోటా మందులనే ఎక్కువగా తరలించినట్లు సమాచారం. అప్పట్లో కొంతమంది డిస్టిబ్యూటర్‌లను కూడా విచారించినట్లు సమాచారం. అయితే మొదట వ్యవహారాన్ని ఆషామాషీగా తీసుకున్న సర్కార్ పూర్తి విచారణ తరువాత సీరియస్ చర్యలకు ఉపక్రమించింది. తీగ లాగితే డొంక కదిలే విధంగా దగ్గు మందు రాకెట్ వ్యవహారం సాగుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. దీని కోసం సర్కార్ ఈ కేసు వ్యవహారం మొత్తం సీబిఐ (కేంద్ర నేర పరిశోధక విభాగం)కు అప్పజెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు మొన్నటి వరకు జరిపిన విచారణ నివేదికలను కేంద్రం సిబిఐకి అప్పజెప్పనున్నట్లు తెలుస్తోంది. ఈ నివేదికల ఆధారంగా సీబిఐ రంగంలోకి దిగనున్నట్లు పేర్కొంటున్నారు.

● ఇక డొంక కదలనున్నది

తీగ లాగితే డొంక కదలనున్న విధంగా ఈ దగ్గు మందు అక్రమ రవాణా వ్యవహారం మారబోతుంది. కామారెడ్డి కేంద్రంగా ఈ రాకెట్ సాగుతున్నట్లు చెబుతున్నప్పటికి వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయంటున్నారు. గుజరాత్, మహారాష్ట్రలకు చెందిన కొన్ని ఫార్మా కంపెనీలు హైదరాబాద్, కామారెడ్డిలను కేంద్రంగా చేసుకొని ఈ దందాను నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. ఫార్మా స్యూటికల్ రంగంలో అనుభవమున్నా కొంతమంది దళారుల రూపంలో అవతారమెత్తి తక్కువ ధర గల మత్తు ఎక్కువగా ఇచ్చే మందులను అక్రమంగా సరఫరా చేస్తున్నట్లు సమాచారం. దేశ వ్యాప్తంగా ఈ దళారులు కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసుకొని ఈ రాకెట్‌ను నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

● కోటా పేరిట అక్రమాలు

ఫార్మా నిబందనల ప్రకారం వినియోగించే మందుల కోటాలను ప్రభుత్వం నిర్ధారిస్తుంది. దీని ప్రకారం మత్తును కలిగి ఉండే మందులకు జిల్లాల వారిగా కోటా కేటాయిస్తారు. అయితే ఈ కోటా కేటాయింపుల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి. కోటాను ఆసరాగా చేసుకుంటూ దళారులు మందుల అక్రమ ఎగుమతిని సాగిస్తున్నారంటున్నారు. ఎక్కువగా వినియోగించని ఉమ్మడి ఆదిలాబాద్‌ను వ్యాపారులు, దళారులు లక్ష్యంగా చేసుకొని ఎక్కువ కోటా కేటాయింపబడేట్లు చేసుకుంటున్నారు. అయితే జిల్లాకు రావాల్సిన కోటాకు సంబందించిన మందులను ఇక్కడికి కాకుండా కోల్‌కతాకు తరలిస్తున్నట్లు విషయం వెలుగులోకి వచ్చింది.

● మొదట కోల్‌కతాలో గుట్టు రట్టు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు కరీంనగర్ తదితర జిల్లాలకు సంబందించిన కోటా మందును అక్రమంగా తరులుతున్న వ్యవహారం కోల్‌కతాలో బట్టబయలైంది. డ్రగ్స్ ఆండ్ నార్కోటిక్స్ అధికారులు అప్పట్లో జరిపిన దాడిలో ఈ మందుల గుట్టు రట్టయింది. అయితే పట్టుబడ్డ మందులపై ఉన్న బ్యాచ్ నంబర్‌ల ఆధారంగా జరిపిన విచారణలో ఇది ఉమ్మడి జిల్లాకు కేటాయింపబడినట్లు నిర్ధారణ అయ్యింది. అలాగే దీంతో పాటు ఈ మందుల అసలు వ్యవహారం కామారెడ్డి నుంచి కూడా సాగుతున్నట్లు తేలింది. దీంతో విజిలెన్స్ విభాగం, రాష్ట్ర సిఐడి విభాగం విచారణ జరిపింది. అయితే ఈ విచారణలో చాలా వాస్తవాలు బయట పడ్డట్లు సమాచారం. దీని కారణంగానే గుజరాత్, మహారాష్ట్రలతో కూడా ఈ వ్యవహారం ముడి పడి ఉన్నందున కేసును పూర్తిస్థాయి దర్యాప్తు కోసం సిబిఐకి అప్పగించినట్లు సమాచారం. కొద్ది రోజుల్లోనే సిబిఐ అధికారులు రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తుంది.

తాగు నీటి సౌకర్యంతో మరణాలను తగ్గించొచ్చు

● నేషనల్ డిజాస్టర్ జాయింట్ సెక్రటరీ డా.వి.తిరుపురాజ్



● అధికారులతో సమీక్షిస్తున్న ఎన్‌డీఎంఏ కమిషనర్

ఆదిలాబాద్‌టౌన్: తాగునీటి సౌకర్యం కల్పించడం వల్ల మరణాలు తగ్గించే అవకాశం ఉంటుందన్న విషయాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలల్లోని జిల్లాలో అవలంభించేలా చూస్తానని నేషనల్ డిజాస్టర్ జాయింట్ సెక్రటరీ డా.వి.తిరుపురాజ్ అన్నారు. అధిక ఉష్ణోగ్రతల వల్ల జరిగే మరణాలు ఆదిలాబాద్ జిల్లాలో 0శాతం ఉండడం పట్ల జిల్లా యంత్రాంగాన్ని వి.తిరుపురాజ్ అభినందించారు. డా.వి.తిరుపురాజ్ శుక్రవారం స్థానిక ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనంలో జేసీ కె.కృష్ణారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి భానోత్‌శంకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.చందు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మూర్తి, మున్సిపల్ కమిషనర్ మారుతిప్రసాద్, జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లాలో వేసవి కాలంలో ఎండ వేడిమిని తట్టుకునేందుకు ఎలాంటీ చర్యలు తీసుకున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించి, ఎండ వేడిమికి ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని విస్తృతంగా ప్రచారం చేశామని జిల్లా అధికారులు తెలిపారు. ఉపాధి హామీ కూలీలు పనులకు ఉదయం పూటనే వెళ్లడం, పనులు జరిగే ప్రాంతాలలో నీడ వసతి కల్పించడం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం వలన ఎలాంటీ సంఘటనలు జరుగలేదని వివరించారు.

బీజేపీ జిల్లా బంద్ సక్సెస్

● పలు చోట్ల బీజేపీ నేతల ఆందోళనలు ● నిర్మల్‌లో బీజేపీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

నిర్మల్‌టౌన్: పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన జిల్లాలో పునర్విభజనలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా నుంచి విభజింపబడి నూతన జిల్లాలో అవతరించిన నిర్మల్ జిల్లాలో ప్రస్తుతం ప్రభుత్వం నూతన ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు కోసం ఎంపిక చేసుకున్న స్థలంపై రోజు రోజుకు ప్రతి పక్షాల నుంచి వ్యతిరేఖత తీవ్రమవుతుంది. జిల్లా కేంద్రంలో భీమన్న గుట్టపై ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు ఆలోచన వెంటనే విరమించుకోవాలని బీజేపీ ఇచ్చిన జిల్లా బంద్ పిలుపు విజయవంతమైంది. భీమన్న గుట్టపై ఇన్నాళ్ళు నిర్మల్‌కే పరిమితమైన ఆందోళనలు శుక్రవారం జిల్లా వ్యాప్తమయ్యాయి. భీమన్న గుట్టపై ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలనే ఆలోచనను విరమించుకోకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేలా బీజేపీ తన వ్యూహాలను పదును పెట్టనుంది. జిల్లా వ్యాప్తంగా మామడ, దిలావర్‌పూర్, పెంబి, దస్తూరాబాద్, కడెం, లక్ష్మణచాంద, సారంగాపూర్, కుభీర్, లోకేశ్వరం, బాసర, ముథోల్, సోన్, నర్సాపూర్, కుంటాల తదితర మండలాల్లో బీజేపీ బంద్ విజయవంతం అయింది. నిర్మల్, భైంసా ప్రాంతాల్లో మాత్రం బంద్ పాక్షికంగా జరిగింది. నిర్మల్, భైంసాల్లో ఉదయం వేళల్లో దుకాణాలు మూసి ఉన్నాయి. మధ్యాహ్నం నుంచి సముదాయాలు తెరుచుకున్నాయి.



బీజేపీ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు



పోలీసుల అదుపులో ఉన్న బీజేపీ నాయకులు



నిర్మల్ డిపో ముందు పోలీసుల బందోబస్తు

జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు..

బీజేపీ ఇచ్చిన జిల్లా బంద్ పిలుపులో భాగంగా జిల్లాలోని పలు చోట్ల బీజేపీ నాయకులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా కేంద్రంలో తెల్లవారు జామున 3.30 గంటలకు బీజేపీ నాయకులు బస్ డిపో నుంచి బస్సులు బయటికి రాకుండా డిపో ఎదుట బైఠాయించారు. దీంతో నిర్మల్ పట్టణ సీఐ జాన్ దివాకర్, నిర్మల్ రూరల్ సీఐ జీవన్‌రెడ్డిలు బస్సు డిపో వద్దకు చేరుకొని అందోళన చేస్తున్న బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, డాక్టర్ మల్లికార్జున్, పంతిక ప్రకాష్, అయన్నగారి రాజేందర్, తోట సత్యనారాయణ పెంట భూమన్నలను అరెస్టు చేశారు. ఖానాపూర్ మండల కేంద్రంలో సైతం భీమన్న గుట్టపై ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించేందుకు ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును వ్యతిరేఖిస్తూ బీజేపీ నాయకులు రోడ్డుపై రాస్తారోకో చేశారు.

రెండు లైన్ల రోడ్డు నిర్మాణంతో మెరుగైన సౌకర్యం

● మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్ టౌన్: నూతనంగా నిర్మించే రెండు లైన్ల రోడ్డు నిర్మాణం ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగు పడనుందని దేవాదాయ, న్యాయ, గృహనిర్మాణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. కడ్తాల్ నుంచి చించోలి(బి) వరకు రూ. 30 కోట్లతో నిర్మించే డబుల్ లైన్ రోడ్డు నిర్మాణం పనులకు శుక్రవారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ డబుల్ లైన్ రోడ్డు నిర్మాణంలో రవాణా రంగం మరింత మెరుగు పడనుందన్నారు. డబుల్ లైన్ రోడ్డు నిర్మాణంతో ప్రమాదాలు సంఖ్య తగ్గుతుందన్నారు. ఈ పనుల్లో నాణ్యత పాటించి సంవత్సరంలోగా పూర్తి చేయాలని మంత్రి రోడ్డు భవనాల శాఖ ఆర్‌అండ్‌బీ ఈఈ శ్రీనివాస్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, ఏఎంసీ చైర్మన్‌లు దేవేంధర్‌రెడ్డి, రాజ్ మహ్మద్, కౌన్సిలర్‌లు పొడెల్లి గణేష్, టీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు ధర్మాజీ రాజేందర్, నాయకులు గంగ్రత్ ఈశ్వర్, ముడుసు సత్యనారాయణ, కార్యకర్తలు, తదితరులున్నారు.



రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న మంత్రి

బాసర ఆలయంలో సామూహిక లక్ష్మీవ్రతాలు

ముథోల్: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం చదువుల తల్లి బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శుక్రవారం సామూహిక లక్ష్మీవ్రతాలను చేపట్టారు. ప్రతీ యేడు శ్రావణ మాసంలో చేపట్టే లక్ష్మీవ్రతాలు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు ఈ వ్రతం చేపట్టడం జరుగుతుందని ఆలయ అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఉదయం 10 గంటలకు ఆలయంలో భక్తులు అనుష్టానం చేపట్టే మండపంలో సుమారు 70మంది మహిళలతో సామూహిక లక్ష్మీవ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం తరపున టెంకాయ, కలశం, పువ్వులు, ఒడి బియ్యం, పసుపు, కుంకుమ, కుడకలు, ఎండు ద్రాక్ష, తదితర పూజా సామాగ్రిని మహిళలకు అందజేశారు. అనంతరం వేద పండితులు ప్రదీప్ మహారాజ్, ప్రవీణ్ మహారాజ్ శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్ఛరణాలతో అమ్మ వారి కుంకుమార్చన పూజలను చేపట్టగా మహిళలు క లశంపై కుంకుమ పూజ చేశారు. ఈ పూజలో పాల్గొన్న మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సుధాకర్‌రెడ్డి, ఏఈవో శ్రీనివాస్, సూపరిండెంట్ సాయిలు, గిరిధర్, సిబ్బంది రాజేందర్, విలాస్‌లు పాల్గొన్నారు.





బాసర, నిర్మల్‌టౌన్‌లో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

హరిహర క్షేత్రంలో శ్రీచక్ర కుంకుమార్చన..

నిర్మల్‌టౌన్: నిర్మల్ పట్టణం దివ్యనగర్‌లోని హరిహర క్షేత్ర ఆలయంలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని శ్రీచక్ర కుంకుమార్చన కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త అల్లోల వినోద మురళీధర్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శ్రీచక్ర కుంకుమార్చన కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. శ్రావణ శుక్రవారం పవిత్ర రోజు కావడంతో ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి సుగానంద స్వామి, ఆలయ గురుస్వామి చెనిగారపు చిన్నయ్య, విశ్వ హిందు పరిషత్ కార్యనిర్వహక అధ్యక్షుడు లక్కడి జగన్‌మోహన్‌రెడ్డి, కొండాజీ వెంకటచారితో పాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

మోస్తారు వర్షంతో రైతులకు ఊరట

నిర్మల్ అగ్రికల్చర్: గత వారం రోజులుగా నిర్మల్ జిల్లాలో పలు ప్రాంతాల్లో మోస్తారుగా పడుతున్న వర్షాలు, చిరు జల్లులు రైతులకు ఊరటనిస్తున్నాయి. ఆకాశం మేఘావృతమై ఉండి చిరు జల్లులు కురుస్తుండటంతో మెట్ట పంటలైనా సోయా, మొక్కజొన్న, పత్తి, పసుపు పంటలకు మేలు జరుగుతుంది. వరి పైర్లు సైతం ఏపుగా పెరిగే అవకాశం ఉంది.

పనుల్లో పారదర్శకత పాటించాలి: ఆర్డీవో

భైంసారూరల్: రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పనులలో పారదర్శకత పాటించాలని ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఆర్డీవో రాజు అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని తహసీల్దార్‌లు, ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన రికార్డులన్ని స్పష్టంగా ఉండాలని ప్రస్తుతం జరుపుతున్న భూ సర్వేలో పారదర్శత పాటించాలని సూచించారు. గడ్డెన్న ప్రాజెక్టు ఆయకట్టుతో పాటు ఆయా గ్రామాల్లోని ఇతర చెరువులు కింద ఆయకట్టు విస్తీర్ణం ఎంత ఇరిగేషన్ అధికారులు ఎన్ని ఎకరాల సాగు భూమికి నీటిని అందిస్తున్నారని, తదితర వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్, ఇరిగేషన్ అధికారులు, గడ్డెన్న ప్రాజెక్టు అధికారులున్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆర్డీవో, ఏడీఏలకు వినతి

భైంసారూరల్: తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా తాము వేసిన పంటలు పూర్తిగా నష్ట పోయామని పంటల పరిస్థితిపై సర్వే చేసి తమకు పరిహారం అందించి ఆదుకోవాలని మండలంలోని కుంభీ గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం ఆర్డీవో రాజు, ఏడీఏ అమరేష్ కుమార్‌లను వేర్వేరుగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. వెంట తెచ్చిన పంటలను వారికి చూపి పరిస్థితి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉమాకాంత్, అంబాజీరావు, విజయ్‌కుమార్, అమృత్, రామారావు, లక్ష్మణ్‌లున్నారు.

ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

కడెం: మండల కేంద్రమైన కడెంలో శుక్రవారం సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 367వ జయంతి ఉత్సవాలను గౌడ కులస్తులు ఘనంగా జరుపుకున్నారు. కడెంలో గల ప్రాజెక్టు జాతీయ రహదారి పక్కన గల సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద తెలంగాణ గీత కార్మికుల సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు మెరుగు లింబా గౌడ్, కడెం మండల అధ్యక్షుడు ఇల్లాసారం కమలాకర్ గౌడ్, కార్యదర్శి రవి గౌడ్, ఉపాధ్యాక్షులు జాగిరి శ్రీనివాస్‌గౌడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మిఠాయిలు పంచుకొని సంబారాలు జరుపుకున్నారు.

నిర్మల్‌టౌన్‌లో

నిర్మల్‌టౌన్: సర్వార్ సర్వాయి పాపన్నగౌడ్ 347వ జయంతి వేడుకలను దళిత బహుజన వామపక్షాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట గల సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌ఎన్. రెడ్డి సీపీఐయంఎల్, సీపీఎం, సీఐటీయూ నాయకులు శంకర్,గౌతం కృష్ణ, దాదెమియా, పోశెట్టి, నూతన్ కుమార్‌లున్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్: మండల కేంద్రంలోని విద్యానగర్‌లో శుక్రవారం తెలంగాణ గౌడ సంఘం ఖానాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 367వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విశ్రాంతి భవనం ముందర గల సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు మెరుగు లింబాగౌడ్, గౌడ సంఘం నాయకలు సింగం తిరుపతిగౌడ్, రాజేందర్‌గౌడ్, నర్సాగౌడ్, మల్లేష్, శంకర్‌గౌడ్, సంతోష్‌గౌడ్, మొగిలిగౌడ్, వెంకాగౌడ్, అమర్, సుధాకర్, సురేష్‌గౌడ్‌లున్నారు.

ప్రేమ వివాహం చేసిన జేఏసీ నేతలు

భైంసారూరల్: పట్టణంలోని కేఎస్ గార్డెన్‌లో శుక్రవారం టీజేఏసీ ఆధ్వర్యంలో ఇద్దరు ప్రేమికులు కులాంతర వివాహం చేశారు. నిర్మల్ తానూర్ మండల హంగిర్గ గ్రామానికి చెందిన ధమ్మాపాల్ మెదక్ జిల్లా శంకర్‌పల్లికి చెందిన సంధ్యారాణీలు గత మూడు సంవత్సరాలు ప్రేమించుకుంటున్నారు. ఇరువురు హైదరాబాద్‌లోని వేర్వేరు ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగాలు చేస్తున్నారు. వీరి ప్రేమ విషయం సంధ్యారాణీ తల్లిదండ్రులకు వివరించగా వారు పెండ్లికి అంగీకరించలేదు. దీంతో వారు భైంసా చేరుకుని టీజేఏసీ నాయకులతో కలిసి పరిస్థితి వివరించి తమకు వివాహం చేయాలని కోరారు. తమ తల్లిదండ్రులు ఒప్పుకోకపోయినా, అడ్డు మాత్రం రారని సంధ్యారాణీ వారితో తెలిపింది. దీంతో టీజేఏసీ నాయకులు భైంసాలోని స్థానిక కేఎస్ గార్డెన్‌లో ప్రేమ వివాహం జరిపించారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, డా.రామకృష్ణాగౌడ్, జే.రాజు టీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు హరిత, సీపీఐఎం నాయకులు మహేష్‌బాబు, కోతుల్‌గాం ఎంపీటీసీ సుదీప్‌లున్నారు.


● అమ్మ ప్రేమ

● 'జీవన' తరంగాలు



● 'సూర్య' దీపం

● ఆ'పాత' మధురం



● 'సంప్రదాయ' శోభ

● 'కూటి' వేట


ఫొటోలు : శ్రావణ్, రవీందర్, తిరుమలాచారి







చెదరని సంతకం

● నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ఆకాశాన హరివిల్లు.. పూలపై కురిసిన చిరుజల్లు.. కారుమబ్బుల్లో మెరుపు.. నెమలి పురి విరుపు.. తడి రెక్కలతో లేచే కొంగ.. హఠాత్తుగా తేలే బుడుపుంగ.. కొమ్మ చాటున చిలుక.. అప్పుడే లేచిన మొలక.. కోమలాంగి సిగ్గు.. పాపాయి నోటికంటిన ఉగ్గు.. అన్నీ ఈ క్షణమే! ఆపై మాయమే! సాగిపోయే కాలం, తనతోపాటు ఎన్నో అద్భుత దృశ్యాలను నిర్దాక్షిణ్యంగా మోసుకెళ్తుంది. ఆత్మీయులతో గడిపిన క్షణాలను, గుండె బరువెక్కిన సందర్భాలనూ కళ్ల ముందే కరిగించేస్తుంది. కానీ ఒక్క కెమెరా మాత్రమే ఆ దృశ్యాన్ని బంధించేసి, అపు'రూప' కానుకగా మనకు అందజేస్తుంది. ఒక్క సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక కాగా, ఒక్క ఫొటో కోటి భావాలకు ప్రతీక. వేలాది అక్షరాల్లో సైతం వర్ణించలేని భావాన్ని సైతం ఒక్క ఫొటో చెప్పగలదు. నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటోగ్రఫీ చరిత్రతో పాటు 'న్యూస్‌నెట్‌వర్క్' బంధించిన పలు ఫొటోల మాలిక 'ఆంధ్రజ్యోతి' పాఠకుల కోసం..


● అమ్మా బైలెల్లినామే..

ఇదీ ఫొటోగ్రఫీ చరిత్ర..

● ఫొటో అంటే కాంతి. గ్రఫీ అంటే రాత. ఫొటోగ్రఫీ అంటే కాంతితో రాయడం.

● 1820లో ఫ్రెంచి శాస్త్రవేత్త నీస్‌ఫిక్సర్, ఫొటో తీసే పరికరాన్ని కనిపెట్టి, తొలిఫొటో తీసినా ఒడిసిపట్టలేక పోయారు.

● ఫొటోగ్రఫీకి ఆద్యుడిగా భావించే ఫ్రాన్స్ దేశానికి చెందిన ఎల్ జె డాగూరె 1826 నుంచి దృశ్యాన్ని బంధించేందుకు శ్రమించారు. చివరకు 1839 ఆగస్టు 18న డాగురె సిల్వర్ ఆయోడైడ్ విధానం ద్వారా దృశ్యాన్ని బంధించగలిగారు. ఈ విషయాన్ని ఆగస్టు 19న ప్రకటించడంతో ఆ రోజు నుంచి ప్రపంచ ఫొటోగ్రఫీదినోత్సవంగా జరుపుకుంటున్నారు.

● ఫ్రాన్స్‌లో పురుడుపోసుకున్న ఫొటోగ్రఫీ అదే ఏడాది ఇంగ్లాండ్ చేరింది. అప్పట్లో ఇంగ్లాండ్‌కు వలస రాజ్యంగా ఉన్న భారతదేశానికి సైతం పాశ్చాత్యులు ఫొటోగ్రఫీని పరిచయం చేశారు.

● 1842-80 మధ్యకాలంలో భారతదేశంలో ఫొటోగ్రఫీ వికాసం చెందింది.

● 1850 నుంచి ఫొటోగ్రఫీ శరవేగంగా అభివృద్ధి చెందింది.

● 1850లో ముంబైలో ఆగస్టస్‌జిరోస్కెక్ అనే పాశ్చాత్యుడు 'డాగ్యూరియోటైప్' అనే స్టూడియోను స్థాపించాడు.

● 1855లో ఈస్ట్ ఇండియా కంపెనీ ముంబైలో 'ఎల్‌ఫిన్‌స్టోన్ ఇన్‌స్టిట్యూట్' పేరిట ఫొటోగ్రఫీ శిక్షణ సంస్థను ఏర్పాటు చేసింది.

● 1858లో మద్రాస్‌లో మొదటి ఫొటోగ్రఫీ సొసైటీ ఏర్పడింది.

● 1860లో దీన్‌దయాల్ కెన్నడీ టేలర్ హైదరాబాద్‌లో ఫొటోస్టూడియో ప్రారంభించారు.

● 1889లో జార్జి ఈస్ట్‌మన్ కొడాక్ బాక్స్ కెమెరాను కనిపెట్టాడు.

● 1935 నుంచి కలర్ ఫొటోగ్రఫీ ప్రారంభమైంది.

● 1957లో రాష్ట్ర రాజధానిలో రాజా త్రయంబక్ నేతృత్వంలో 'స్టేట్ ఫొటోగ్రఫీ సొసైటీ' ఏర్పడింది. 1972లో ఇది 'స్టేట్ ఫొటోగ్రఫీ అకాడమీ'గా రూపుదాల్చింది.


● ఫొటోగ్రఫీలో 'పద్మశ్రీ' అవార్డు పొందిన ఏకైక వ్యక్తి ఠాకూర్ కాశీనాథ్. ఈయన తెలుగువాడే.

● 1980 నుంచి ఫొటోగ్రఫీలో కంప్యూటర్ యుగం ప్రారంభమైంది.

● సాధారణ ఛాయాచిత్రాలతో పాటు సృజనాత్మక, సామాజిక రుగ్మతలు, సంస్కృతీసంప్రదాయాలు, యుద్ధాలకు నవరసాలకు అద్దం పట్టే దృశ్యాలను బంధించడం మొదలైంది. క్రమంగా పిక్టోరియలిజమ్ ప్రక్రియకు దారితీసింది.

● పిక్టోరియలిజమ్‌లో చేసిన కృషికి 1971లో మొదటిసారి బండి రాజన్‌బాబు రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈయన మన రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాకు చెందిన వ్యక్తి. ఈయన 1983లో ఇంగ్లాండ్ రాయల్ ఫొటోగ్రఫీ నుంచి ఫెలోషిప్ సాధించారు. అదే ఏడాది బెల్జియం నుంచి, 1987లో జెకోస్లోవియా నుంచి ఫెలోషిప్ కైవసం చేసుకున్నారు.

-దండేపల్లి/కాగజ్‌నగర్



ఎల్ జె డాగూరె

ఆయన చిత్రాలు సజీవం!

● ఫొటోగ్రఫీలో రాణిస్తున్న సంపత్‌కుమార్

● పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు ● జిల్లాకు పేరుప్రఖ్యాతులు

(ఆంధ్రజ్యోతి, మంచిర్యాల)

జిల్లాకు చెందిన పీ. సంపత్‌కుమార్, ఫొటోగ్రఫీలో అంతర్జాతీయస్థాయిలో రాణిస్తున్నారు. ప్రస్తుతం ఈయన సింగరేణి కాలరీస్ శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలోని ప్రజాసంబంధాల విభాగంలో పనిచేస్తున్నారు. సంపత్‌కుమార్‌కు చిన్నతనం నుంచే ఫొటోగ్రఫీ అంటే మక్కువ. ముఖ్యంగా గిరిజన సంప్రదాయాలు, పండుగలు, ఆచారవ్యవహారాలను తన కెమెరాలో బంధిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అనేక అవార్డులు సొంతం చేసుకున్నారు. సంపత్‌కుమార్ దేశంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ, భారత్‌లోని భిన్నత్వంలో ఏకత్వాన్ని, శ్రమజీవన సౌందర్యాన్ని తన ఫొటోల ద్వారా కళ్లగడుతున్నారు. 2002నుంచి ఇప్పటివరకు వరుసగా తొమ్మిది వరకు జాతీయ, అంతర్జాతీయ ఫొటోగ్రఫీ అవార్డులు అందుకున్నారు. 2012లో అంతర్జాతీయస్థాయి బయోడైవర్‌సిటీ పోటీల్లో అవార్డు అందుకున్నారు. 182దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొన్న ఈ సదస్సులో సంపత్‌కుమార్ తీసిన చిత్రాలు కనువిందుచేశాయి. 2015లో 'మహిళలు.. పువ్వులు' అనే అంశంపై నిర్వహించిన జాతీయస్థాయి ఫొటోగ్రఫీలో ద్వితీయ బహుమతితో పాటు రూ.75వేల నగదు పురస్కారం అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2016లో నిర్వహించిన బయోడైవర్‌సిటీ పోటీల్లోనూ బహుమతి గెలుపొందారు. జులై 2016లో గుజరాత్ రాష్ట్రంలో ఈఎన్‌ఎం నిర్వహించిన 'పర్యావరణం జీవితం' అనే అంశంపై నగదు పురస్కారం అందుకున్నారు.



● 'వానర' జిందగీ


● 'ఆధ్యాత్మిక' జ్యోతి

సంపత్‌కుమార్ తీసిన చిత్రాల్లో కొన్ని..

సంపత్ కుమార్





● సంపత్‌కుమార్ తీసిన చిత్రాలు







● 'అనాది' అల్లిక


● 'వేదుకల' వేళ


● జాతరెల్లి పోదామా..


● 'అమాయక' దృక్కులు


● 'కళ' వారధి


● మోడే కానీ జీవనాడే!

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▸..........
2. SGNI ▸..........
3. FTLI ▸..........
4. CPYO ▸..........

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▸..........
2. వేశంమాస ▸..........
3. కాగారారం ▸..........
4. వాదేయంల ▸..........


చెప్పగలరా?

ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని విషయం గురించి మాట్లాడటం అంటే - నీ అవివేకాన్ని బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి



World Photography Day

స్మైల్ ప్లీజ్







ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫోరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యూజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పుర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?


రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.

టీచర్ : !!!!!!!!!!



క్రాస్ వర్డ్

music sound voice sports
editing reports weather announce



జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1.విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. 'LIMIT' కు సరైన కోడ్?
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు

2. 'ATTENTION' కు సరైన కోడ్?
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు

3. 'LOVE' కు సరైన కోడ్?
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు

4. 'UNIT' కు సరైన కోడ్?
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు

5. MOVE కు సరైన కోడ్?
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు

6. 4, 22, 108, 430, 1288, -----------
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547


7. 8, 3, 2, 3, 10, -------
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96

8. 10, 9, 20, 57, 232, ---------
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150

9. 85, 40, 69, 54, 72, 14, 56, ---------
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30

10. 13, 18, 31, 49, 80, -------
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219

11. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10

12. a - c - cb - ab - cab - ba - ca -
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు

13. a - c - bc - acda - da - ca - cd
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు

14. UZ, OR, IL, EH, -------
ఎ) AF బి) FA సి) EB డి) BE

15. AAZ, BDX, DIT, HPN, -----------
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP

16. క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: --------
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు

17. రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న

19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36

20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG

21. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు

22. పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A, B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

23. A కి Z ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ

24. Q కి K ఏమవుతారు?
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు

25. M కి C ఏమవుతారు?
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన

26. సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు

27. ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు


28. వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు

29. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?

5	9	17
32	63	125
86	171	?


ఎ) 346 బి) 348 సి) 341 డి) 382

30. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) K బి) I సి) E డి) B

32. గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) F డి) E

33. క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) L బి) H సి) D డి) K


34. గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) C బి) A సి) K డి) J

35. కేవలం గాయకులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) I డి) A

36. P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54

37. A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23

38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F

39. FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?
ఎ) H బి) N సి) R డి) F

40. ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45

41. లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై

42. పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు

43. కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు

44. ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

1) బి	7) సి	13) బి	21) సి	29) సి	37) ఎ
2) ఎ	8) ఎ	14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
3) సి	9) డి	15) సి	23) సి	31) బి	39) ఎ
4) ఎ	10) బి	16) బి	24) డి	32) డి	40) ఎ
5) ఎ	11) బి	17) సి	25) బి	33) ఎ	41) సి
6) బి	12) ఎ	18) డి	26) ఎ	34) సి	42) ఎ
		19) సి	27) సి	35) డి	43) సి
		20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: **30**
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఎఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: **80**
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపోడా డి) మొలస్కా
2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం
3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త
4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్
5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి
6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు
7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు
8. పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు
9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3
10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు
11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47
12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4
13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు
14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ
15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్
16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం
17. 'మస్క్యులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు
18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్
19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ
23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ
24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్
25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ
26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు
27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ
28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిఫ్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం
29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా
30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్
31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70
32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం
33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)
34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు
35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు
36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్
37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్
38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్
41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ
42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్
43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ
44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్
45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్

46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ
48. బటన్, మిల్క్, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు
49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ
50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

			25) ఎ	34) బి	43) సి
1) సి	9) డి	17) డి	26) ఎ	35) డి	44) డి
2) ఎ	10) బి	18) ఎ	27) సి	36) ఎ	45) బి
3) ఎ	11) డి	19) బి	28) సి	37) డి	46) ఎ
4) ఎ	12) డి	20) డి	29) డి	38) బి	47) బి
5) డి	13) డి	21) ఎ	30) బి	39) డి	48) ఎ
6) బి	14) డి	22) బి	31) ఎ	40) బి	49) బి
7) సి	15) సి	23) ఎ	32) ఎ	41) సి	50) డి
8) ఎ	16) ఎ	24) సి	33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జిఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152
- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30

ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30

ASIAN CINEMAS ATTAPUR అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA కాప్రా 10.30,1.25,7.25,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20

ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15

PRASADS 10.45,2.30,5.00,7.30,10.30

PVR CINEMAS INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00

PVR CINEMAS CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00

PVR CINEMAS FROUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00

INOX GVK One Mall 11.15,1.00,4.10,7.25,10.40

INOX M.P. Mall 10.50,12.55,4.00,7.05,10.10

BIG Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30

Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25

Cinépolis CCPL - MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30

Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30

TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15

Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20

MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00

T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK MULTIPLEX L.B.NAGAR 11.00,4.30,7.30,10.00

ASIAN CINEMAS - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25

GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30

- వరంగల్ 12.45,3.55,7.05,10.15

SVC CINEMAS ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC Cinemas **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

SVC Cinemas **సంగీత** - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

PRASADS 11.00,2.00,7.45,10.45

PVR Cinemas Inorbit Mall మాదాపూర్ - 1.40,10.40

PVR Cinemas RK Complex బంజారాహిల్స్ - 10.50,4.10

PVR Cinemas Central Mall పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30

PVR Cinemas Froum Mall 11.05,4.20,7.30,10.45

INOX GVK One Mall ఎ/సి - 1.35,4.25,10.15

INOX M.P. Mall Kachiguda కాచిగూడ ఎ/సి - 4.30,10.30

BIG Cinemas Ameerpet అమీర్‌పేట్ - 4.20,10.20

BIG Cinemas Shameerpet శామీర్‌పేట్ - 10.20PM

Cinépolis Kukatpally ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40

Cinépolis CCPL - Malkajgiri ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40

Cinépolis Attapur అత్తాపూర్ 10.20,4.20,7.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 11.15,6.15

శివ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15

షా మల్టీప్లెక్స్ ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

SVC Cinemas **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

Asian GPR Multiplex Kukatpally ఎ/సి - 10.50,4.30,10.20

Asian Cinemas Attapur 10.50,4.30,7.30

Asian Radhika Moviplex Kapra కాప్రా - 10.50,4.25,10.20

Asian Cine Square Uppal 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10

Miraj Cinemas ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40

T² ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00

BVK Multiplex L.B.Nagar 11.00,2.00,10.20

Asian Cinemas హన్మకొండ - 10.40,4.30,10.25

Geetha Asian నిజామాబాద్ - 1.40,4.30,7.40

SVC Cinemas ఎ/సి - కరీంనగర్ 4.30,10.25

S2 Cinemas Warangal - వరంగల్ 12.10,3.15,6.25,9.40

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

ఆదిపరాశక్తి ఆలయంలో భక్తుల కలశపూజ



ఆదిపరాశక్తి ఆలయంలో కలశపూజ నిర్వహిస్తున్న మహిళలు

నస్పూర్: నస్పూర్ మండలం తీగల్‌పహాడ్ పంచాయతీ పరిధిలోని రాంనగర్ ఆదిపరాశక్తి ఆలయంలో శుక్రవారం కలశ పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో మహిళలు అమ్మవారిని దర్శించుకునేందుకు భారీగా తరలివచ్చారు. 108 కలశాలతో మహిళలు పూజలు చేపట్టి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదిపరాశక్తి దేవాలయం కమిటీ అధ్యక్షురాలు వంగల కనుకమ్మ, ప్రధాన పూజారి రవీందర్ శర్మ, సూపర్‌వైజర్ మాదరబోయిన రవి తగిన ఏర్పాట్లు చేశారు. కాగా శ్రావణ మాసం చివరి శుక్రవారం అయినందున నస్పూర్, తీగల్‌పహాడ్ గ్రామ పంచాయతీల పరిధిలోని ఆలయాలకు భక్తులు తరలివచ్చి దేవతమూర్తులను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



గోదావరిలో పుణ్యస్నానం ఆచరిస్తున్న భక్తులు

బాసరలో భారీగా అక్షర శ్రీకారాలు

ముథోల్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన చదువుల తల్లి బాసర శ్రీ సరస్వతీ దేవి ఆలయానికి శుక్రవారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం వేకువజాము నుంచే ఆయా ప్రాంతాల నుంచి భక్తులు బాసరకు చేరుకుని గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. తమ పిల్లలకు అక్షరశ్రీకార పూజలను చేయించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రావణమాసంలో చివరి శుక్రవారం కావడంతో రాష్ట్రం నుంచే కాకుండా ఆంధ్ర, మహారాష్ట్ర ప్రాంతాల భక్తులు హాజరయ్యారు. ప్రత్యేక అక్షరాభ్యాసం రూ. వెయ్యి టికెట్లు 230, రూ.100 టికెట్లు 650 అమ్ముడయినట్లు ఆలయ అధికారులు తెలిపారు. అలాగే లడ్డూ, పులిహోర రూపంలో లక్ష 68 వేల రూపాయల ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

సంపత్‌కుమార్‌కు ఫొటోగ్రఫీలో అవార్డు



అవార్డుకు ఎంపికైన ఫొటో

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో పీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న పీ.సంపత్‌కుమార్‌కు ఫొటోగ్రఫీలో అవార్డు లభించింది. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 9న రాష్ట్ర ప్రభుత్వం హరితహారం అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో సంపత్‌కుమార్‌కు రాష్ట్ర స్థాయి కన్సోలేషన్ బహుమతి దక్కింది. గతంలో అంతర్జాతీయ బయోడైవర్సిటీ సదస్సులో సంపత్‌కుమార్ తీసిన ఫొటో జాతీయ స్థాయి అవార్డును కైవసం చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం, వివిధ స్వచ్ఛంద సంస్థలు నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో సంపత్‌కుమార్ జాతీయ స్థాయి అవార్డులకు కైవసం చేసుకున్నారు. ఇటీవలనే సింగరేణిలో ప్రజా సంబంధాల శాఖ ద్వారా ఎక్స్‌లెన్సీ అవార్డు, జాతీయ స్థాయి అవార్డును సింగరేణి కైవసం చేసుకోవడంలో సంపత్‌కుమార్ పాత్ర కీలకమైంది. కమ్యూనికేషన్ విభాగంలో పని చేస్తూ సంపత్‌కుమార్ ఎన్నో అవార్డులు సాధిస్తూ సింగరేణికి వన్నె తెస్తున్నారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో అవార్డును అందుకోనున్నారు. కాగా అవార్డును దక్కించుకున్న సంపత్‌కుమార్‌ను శుక్రవారం జీఎం సుభాని, ఎస్ఓటుజీఎం సత్యనారాయణ, డీవైజీఎం పర్సనల్ చిత్తరంజన్, వివిధ డిపార్టుమెంట్ల అధికారులు, గుర్తింపు సంఘం నాయకులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులతో ఎస్వో, పీఈటీ

దండేపల్లి: హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఈనెల 13న నిర్వహించిన నాలుగవ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ చాంపియన్ షిప్ అండర్-14, అండర్-16 విభాగాల పోటీల్లో దండేపల్లి కస్తూర్బా విద్యాలయానికి చెందిన ఇద్దరు బాలికలు రాష్ట్రస్థాయి అత్యంత ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రత్యేక అధికారి మంజుల, పీఈటి సుజాత తెలిపారు. ఈ మేరకు వారు ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచి పతకాలు సాధించినట్లు చెప్పారు. అండర్- 14 విభాగంలో అంజలి హైజంప్‌లో (ప్రథమ స్థానం), అండర్-16 విభాగంలో స్రవంతి హైజంప్‌లో ద్వితీయస్థానంలో నిలిచారని తెలిపారు. కాగా వీరిని శుక్రవారం విద్యాలయంలో పలువురు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు అభినందించారు.

వర్షాల కోసం గ్రామ దేవతలకు అభిషేకం

తాంసి: మండలంలో 20 రోజులుగా వర్షాలు లేకపోవడంతో శుక్రవారం గ్రామస్థులు దేవతలకు గంగనీటితో అభిషేయం నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని కప్పర్ల, నిపాని, జామిడి, బండల్‌నాగాపూర్, తాంసి తదితర గ్రామాలకు చెందిన పలువురు రైతులు రాముల గుట్టకు బయలుదేరారు. ఆయా గ్రామాలకు చెందిన రైతులంతా ఖాళీ నడకన గుట్టపైకి చేరుకున్నారు. ముందుగా రాముల వారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం అక్కడ గుట్టపై ఉన్న కోనేరులో నుంచి నీటిని తీసుకు వచ్చి గ్రామదేవతలకు అభిషేకం నిర్వహించారు. కాగా ఉదయం చిరుజల్లులు కురిసినప్పటికీ భారీ వర్షాలు కురియాలని గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఇందులో భాగంగా 2 రోజులుగా కప్పర్ల గ్రామంలో మహా యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగింది. వర్షాలు కురుసి తమకు పంటలు బాగా పండాలని గ్రామస్థులు దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుకున్నారు.

ప్రశాంతంగా ఇంటర్వ్యూలు

ఆసిఫాబాద్‌రూరల్: ఆసిఫాబాద్ పట్టణంలో నూతనంగా ప్రారంభమైన అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఖాళీగా ఉన్న పలు పోస్టులకు శుక్రవారం స్థానిక ఎమ్మార్సీ భవనంలో తహసీల్దార్ భౌమిక్, ఎంపీడీఓ పరికిపళ్ల శ్రీనివాస్, ఎంఈఓ సూర్యప్రకాష్‌లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, అటెండర్ పోస్టులు ఒక్కొక్కటి ఖాళీగా ఉన్నాయి. అలాగే వాచ్‌మెన్ పోస్టులు రెండు ఖాళీగా ఉన్నాయి. 5 పోస్టులకు గాను 88 మంది దరఖాస్తు చేసుకోగా 70 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. ఈ మేరకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

సల్పల వాగు వెలవెల



వెలవెలబోతున్న సల్పల వాగు పరిసరాలు

కాసిపేట: వర్షభావ పరిస్థితుల కారణంగా మండలంలోని సల్పల వాగు నీరు లేక వెలవెల బోతోంది. వర్షకాలంలో పచ్చని చెట్ల మధ్య గలగల పారుతూ ఆహ్లాదాన్ని పంచే సల్పల వాగు నీరు లేక కళావిహీనంగా మారింది. సల్పల వాగు అందాలను చూసేందుకు జనం వర్షకాలంలో అధిక సంఖ్యలో వచ్చేవారు. కాగా ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో ఆ వైపు ఎవరూ వెళ్లడం లేదు.

'కళ్యాణిఖని ఓపెన్‌కాస్టును రద్దు చేయాలి'

మందమర్రి: కళ్యాణిఖని ఓపెన్‌కాస్టును ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ప్రజాఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెంచు రమేశ్ పేర్కొన్నారు. శుక్రవారం కళ్యాణిఖని ఓపెన్‌కాస్టుకు వ్యతిరేకంగా ఎర్రగుంటపల్లిలో దీక్షలు చేపడుతున్న దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 సార్వత్రిక ఎన్నికల సందర్భంలో టీఆర్ఎస్ నాయకులు ఓపెన్‌కాస్టులు రద్దుచేయిస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నాటి సీమాంధ్ర పాలకుల విధానాలనే నేడు తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తోందని ఆరోపించారు. ఒకవైపు పర్యావరణ వేత్తలు, కార్మిక సంఘాలు ఓపెన్‌కాస్టులు నిలిపివేయాలని చెబుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్పొరేట్ పెట్టుబడిదారులకు పాలకులు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో సామాన్యులు జీవించలేని పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. ఓపెన్‌కాస్టుతో జీవనోపాధిపూర్తిగా దెబ్బతిని పంట భూములు పనికిరాకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తన విధానాలను మార్చుకొని ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడాలన్నారు. లేకపోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. సమావేశంలో ఓపెన్‌కాస్టు వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు బుచ్చన్న, జైపాల్, నాగేశ్ పాల్గొన్నారు.